# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 4 అక్టోబర్ 2025 | 16 పేజీలు




## అక్రమ ఇసుక రవాణా.. యదేచ్ఛగా మట్టి తవ్వకాలు



పట్టించుకోని అధికారులు

2లో



# డోస్.. జోష్

తెగ తాగేశారు

## దసరా కిక్కు రూ. 15.5 కోట్లు

2లో

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: ఒక్కొక్కరికి ఒక్కో అభిరుచి ఉంటుంది.. కొందరికి తినడం, మరికొందరికి తిరగడం అలవాటు ఉంటుంది. కానీ అందరికీ ఉండే సరదా పండుగ వచ్చిందంటే ఆనందంగా గడపడమే..తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పండుగ అంటే ముక్క, సుక్క అని మరోసారి చాటిచెప్పారు.అవును నిజం, జాతిపిత గాంధీ జయంతి కూడా పక్కనపెట్టి ఏకంగా 15.5 కోట్ల మద్యం మందుబాబులు కొనుగోలు చేశారు. కిక్కు ఎక్కదనుకున్న వారికి తమ కొనుగోళ్లతో కిక్కు రుచి చూపించిన వైనంపై ప్రభాతవార్త కథనం..

**ఒక్కరోజులో 13 కోట్లు మద్యం డంప్ :** ఈ సారి దసరా,గాంధీ జయంతి ఒకరోజున వస్తుండటంతో మద్యం కొనుగోళ్లు అంతంత మాత్రంగానే ఉంటుందని అందరూ భావించారు.

కార్మికుల హక్కులకై

## నిరంతర పోరాటం...

కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి



2లో

గోదావరిఖని, ప్రభాతవార్త: కార్మికుల హక్కుల సాధనలో బీఎమ్మెస్ ముందుండాలని, కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం యూనియన్ నాయకులు కృషి చెయ్యాలి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు.

ఎన్నికలు జరిగేనా.. ఆగేనా..? సర్వత్ర

# చర్చ..!



2లో

దసరా దావత్‌లతో షురూ అయిన.. పంచాయితీ ఎన్నికల సందడి..

8వ తారిఖు కోసం అందరి ఎదురు చూపులు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కారు పచ్చ జెండా ఊపడంతో ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేయడం ఏకకాలంలో జరిగిపోయాయి. దీనితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో, దసరా పండుగ ముందే షెడ్యూల్ రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని గ్రామాలలో గురువారం దసరా పండుగనాడే.. గ్రామ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఎంపిటిసిలుగా, జెడ్పిటిసిలుగా, సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటి చేసే అభ్యర్థులు దావత్‌లు షురూ చేసారు. గ్రామాలలో ఎక్కడ చూసిన జాతిపిత మహాత్మ గాంధీ అక్టోబర్ 2 జయంతి అయినప్పటికి

గ్రామాలలో, పట్టణాలలో ముక్క.. చుక్క.. ఏరులై పారైయి. దసరా పండుగ పలకరింపులే.. ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు అస్త్రంగా వాడుకున్నారు.

## విజయ దశమి అందరికీ విజయాలను ప్రసాదించాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

16లో

## దసరా దావత్‌లతో షురూ అయిన.. పంచాయితీ ఎన్నికల సందండి..

### 8వ తారీఖు కోసం అందరి ఎదురుచూపులు..

### ఎన్నికలు జరిగేనా.. ఆగేనా..? సర్వత్ర చర్చ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కారు పచ్చ జెండా ఊపడంతో ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేయడం ఏకకాలంలో జరిగిపోయాయి. దీనితో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో, దసరా పండుగ ముందే షెడ్యూల్ రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని గ్రామాలలో గురువారం దసరా పండుగనాడే.. గ్రామ పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు ఎంపిటిసిలుగా, జెడ్పిటిసిలుగా, సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు దావత్‌లు షురూ చేసారు. గ్రామాలలో ఎక్కడ చూసిన జాతిపిత మహాత్మ గాంధీ అక్టోబర్ 2 జయంతి అయినప్పటికీ గ్రామాలలో, పట్టణాలలో ముక్క.. చుక్క.. ఏరులై పారైయి. దసరా పండుగ పలకరింపులే.. ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు అస్త్రంగా వాడుకున్నారు. దసరా పండుక్కు ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ.. ఊరుకుల, పరుగుల జీవితంలో దసరాకు సొంతుళ్లకు చేరుకోవడం బంధువులను, దోస్తులను కలిసి ఊరంత తిరగడం కనిపించింది.. ఏ రాజయ్య బావా.. ఎప్పుడు వచ్చినవ్..? అంత మంచిదేనా..? అంటూ పలకరింపులు గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సమరానికి దారులు వేసాయి. తెలిసిన వారందరిని చోట, మోట నాయకులు వివిధ రాజకీయ పార్టీల వారు గతంలో పనిచేసిన మాజీ సర్పంచులు, మాజీ పోటీ చేసే అభ్యర్థులు ఊర్ల నుండి గ్రామాలకు వచ్చిన వారిని మందలించి, మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నాలు చేసారు.

మరికొన్ని చోట్ల రెండడుగులు ముందుకేసి, మేకలను, గొర్రెపోతులను కోసి, జర గ్రామంలో పేరున్న పెద్ద మనుషులకు మాంసం కుప్ప, ఫుల్ బాటిళ్ల గ్రామాలలో పంపిణీ చేసిన సంఘటనలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల.. ఎటు పోతున్నావ్ బావా..? రారాదు.. బుక్కెడు మందు తాగిపోతువ్..? అంటూ ప్రాదేయపడుతూ.. తీసుకెళ్లి పార్టీలు ఇచ్చారు. మన ఊర్లో మన కులపోళ్లే అధికంగా ఉన్నరు.. మహిళ రిజర్వేషన్ బావా అయింది.. మీ చెల్లెని సర్పంచ్‌గా నిలబెడుతున్న..? ఎప్పటిలాగే నేనే ఈ సారి ఎంపిటిసిగా నిలబడతా.. అంటూ మాటల సంబరంలో సీసాల మూతలు ఇప్పి.. అర్ధరాత్రి వరకు దసరా దావత్‌లు స్థానిక జరగబోయే ఎన్నికలపై దృష్టిన పెట్టుకుని ముందుకు సాగాయి. గురువారం సైతం ఎక్కడ చూసిన గ్రామాలలో దావత్‌ల సన్నివేశాలు కనిపించాయి. మరికొన్ని గ్రామాలలో రాజకీయాలలో అనుభవం ఉన్నవారు, ఇప్పటికే పలు పదవులు అనుభవించిన వారు తమ రాజకీయ భవిష్యత్తు ఇంతటితోనే ముగిసిపోకుండ వ్యూహ, ప్రతివ్యూహాలతో సమాలోచనలు చేస్తూ.. తమ రాజకీయ ప్రత్యర్థులతో మనసు విప్పి మాట్లాడుతూ అన్న... మన ఊర్లో మనం అనుకున్న ప్రకారంగా రిజర్వేషన్లు రాలేదు. ఓసిలుగా ఉన్న స్థానాలు ఎస్సి రిజర్వేషన్లు, జనాభా ప్రాతిపదికన బిసి రిజర్వేషన్లు కావడంతో మనకు అవకాశం లేకుండా పోయింది. మన గ్రామంలో ఎంపిటిసిగా నాకు సపోర్టు చేయ్.. జెడ్పిటిసిగా నీకు సపోర్టు చేస్తాం.. అంటూ మందు పార్టీలలో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రేపు నేను గెలిచాక సింగిల్ విండో అధ్యక్ష పదవికి కోసం గానీ, నీటి సంఘం అధ్యక్షునిగా గానీ.. నీకు పూర్తిగా సహకరిస్తా.. అంటూ దావత్‌లో పాల్గొన్న నాయకులు చేతుల్లో చేయిలు వేసుకుని ఒట్లు పెట్టించుకున్నారు. మరికొన్ని గ్రామాలలో లచ్చయ్య బావా.. సర్పంచ్‌గా మనం గెలవకున్న పర్వాలేదు.. ఎట్టిపరిస్థితుల్లో గాయన మాత్రం గెలవకుండా మనమంత కలిసికట్టుగా నాలుగు రూపాయలు ఖర్చు అయిన మంచిదే.. ఆయనను ఓడగట్టడానికే మనం కలిసి పనిచేద్దామని మరికొన్ని ప్రాంతాలలో ప్రమాణాలు, ఇమానాలు చేయించుకున్నారు. ఏదిఏమైనప్పటికి మరో పక్షం రోజులలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా దసరా పండుగ రోజున గ్రామాలలో ఒక్కసారిగా దావత్‌లతో ప్రారంభమైనట్లయింది. గ్రామాలకు వచ్చిన సుదూర ప్రాంతాల నుండి వచ్చిన వారి పేర్లు, ఫోన్‌నెంబర్లు చాలా గ్రామాలలో సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, జెడ్పిటిసిగా పోటీ చేసే అనుమాయిలు రాసి పెట్టుకున్నారు. దీపావళి పండుక్కు.. వచ్చిన రాకపోయిన పంచాయితీ ఎన్నికల వరకు రాను.. పోను.. బస్సు, రైలు ప్రయాణాల ఖర్చులకు ఫోన్‌పే, గూగుల్‌పేలో పైసలు కొడుతామని సర్పంచ్‌గా, ఎంపిటిసిగా, జెడ్పిటిసిగా పోటీ చేసే ఆశావాహులు ఇప్పటికే ప్రచారంలో ఒక్క అడుగు ముందుకేసి దూసుకుపోతున్నారు.

### అందరి చూపు 8వ తారీఖు వైపే..

రాష్ట్రంలో కులగణన జరిగిన తర్వాత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి 42శాతం బిసి రిజర్వేషన్ అమలు చేయడం, ఎన్నికలకు పచ్చజెండా ఊపడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా రిజర్వేషన్ల ప్రకారంగా షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నేతల రాజకీయ భవితవ్యం ఒక్కసారిగా తలకిందులైపోయింది. దీనికితోడు రాష్ట్రంలో పలు జిల్లాలలో చిన్న, పెద్ద గ్రామపంచాయితీలలో అక్కడ బిసిలు, ఎస్సిలు లేనప్పటికి రిజర్వేషన్లు ఆ పంచాయితీలు కావడంతో అక్కడ ఎన్నికలు జరగని అనిశ్చిత పరిస్థితి నెలకొనడంతో అనేక ప్రాంతాల నుండి రిజర్వేషన్లలో జరిగిన తప్పిదాలను సరిచేసి, ఎన్నికలకు ముందుకు పోవాలంటూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలు కావడంతో కోర్టు ఈ అంశంపై ఈ నెల 8వ తారీఖున తీర్పు ఇవ్వనుంది. ఇది ఇలా ఉండగా, రాజ్యాంగంలోని తొమ్మిదోవ షెడ్యూల్‌లో 50శాతం మించిన రిజర్వేషన్లు మించకుండా ఎన్నికలు జరిగే వీలు ఉండదని పలువురు న్యాయనిపుణులు వెల్లడిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలపై షెడ్యూల్ వచ్చిన స్థానిక ఎన్నికలు జరగడంపై సర్వత్ర ప్రజల్లో సందేహాలు నెలకొన్నాయి. బిసి రిజర్వేషన్ల బిల్లు దీనికి సంబంధించిన ఆర్డినెన్స్, ఇటు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉండడంతో 50శాతం మించిన రిజర్వేషన్లు ఆమోదం పొందాలంటే రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఇది కేంద్రం చేతుల్లో ఉందని, అటు బిల్లుపై స్పష్టత రాకుండనే, ప్రభుత్వం జివో ఎలా ఇచ్చారని హైకోర్టు ఇప్పటికే ప్రశ్నించింది. దీనితో ఈ నెల 8న వచ్చే తీర్పుకోసం సర్వత్ర ప్రజలు ఎదురుచూస్తున్నారు. 50శాతం మించిన రిజర్వేషన్‌లపై న్యాయస్థానం ఒకవేళ అడ్డుచెప్పిన, తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లతో ముందుకు అడుగులు వేస్తుందని, ఇచ్చిన షెడ్యూల్ ప్రకారంగానే ఎన్నికలు జరుగుతాయని, కొందరు వాదనలు వినిపిస్తుండగా, మరికొందరు స్థానిక ఎన్నికలు జరగడం అసంభవమని అని మరికొందరు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దీనితో ఇక అందరి ఎదురుచూపులు ఆ 8వ తారీఖు వైపే..?



## కార్మికుల హక్కులకై నిరంతర పోరాటం.

### కేంద్ర హోం శాఖ సహాయ శాఖ మంత్రి బండి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కార్మికుల హక్కుల సాధనలో బీఎమ్మెస్ ముందుండాలని, కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం యూనియన్ నాయకులు కృషి చెయ్యాలి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్లో ఇటీవల ఎన్ టి పి సి పర్మనెంట్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికలలో బిఎంఎస్ గెలుపొం దడంతో వారిని సన్మానించి ఆయన మాట్లాడారు.ఎన్టీపీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో బీఎమ్మెస్ ఘన విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మీ విజయం కార్మికుల విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం యూనియన్ నాయకులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రధాన కార్యదర్శి సాగర్ రాజు, అధ్యక్షులు కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి చల్లా సత్యనారాయణ రెడ్డి, పోగుల స్వామి, బుర్ర శ్రీనివాస్, శ్రీకాంత్, వేముల రాములు, కందుల సత్తయ్య, బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి చల్ల శోభా రెడ్డి పాల్గొన్నారు.

## దసరా కిక్కు 15.5 కోట్లు

### కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

ఒక్కొక్కరికి ఒక్కో అభిరుచి ఉంటుంది..కొందరికి తినడం,మరికొందరికి తిరగడం అలవాటు ఉంటుంది.కానీ అందరికీ ఉండే సరదా పండుగ వచ్చిందంటే ఆనందంగా గడపడమే..తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పండుగ అంటే ముక్క, సుక్క అని మరోసారి చాటిచెప్పారు.అవును నిజం, జాతిపిత గాంధీ జయంతి కూడా పక్కనపెట్టి ఏకంగా 15.5 కోట్ల మద్యం మందుబాబులు కొనుగోలు చేశారు. కిక్కు ఎక్కడనుకున్న వారికి తమ కొనుగోళ్లతో కిక్కు రుచి చూపించిన వైనంపై ప్రభాతవార్త కథనం..... ఒక్కరోజులో 13 కోట్లు మద్యం దంప్: ఈ సారి దసరా,గాంధీ జయంతి ఒకరోజున వస్తుండటంతో మద్యం కొనుగోళ్ల అంతంత మాత్రంగానే ఉంటుందని అందరూ భావించారు.అయితే అందరి అంచనాలను తలక్రిందులు చేస్తూ మందుప్రియులు తమ సత్తా చాటుతూ కొనుగోళ్లు చేశారు. మందుబాబుల ఉత్సాహంతో ఏకంగా దసరాకు ముందురోజే అంటే 30 సెప్టెంబర్ న 13 కోట్ల మద్యం డిపో నుండి వైన్స్,బార్స్ దుకాణాల్లోకి వచ్చి చేరింది. సెప్టెంబర్ నెల మొత్తంలో 29 రోజుల్లో 87 కోట్ల మద్యం కొనుగోలు చేయగా,చివరిరోజున ఏకంగా 13 కోట్ల మద్యం దుకాణంలోకి చేరింది.ఇక అక్టోబర్ 1న మరో 2.58 కోట్ల విలువ చేసే మద్యం ఐఎంఎల్ డిపో నుండి మద్యం దుకాణాలకు చేరింది. మద్యం కిక్కుకై బారులు : దసరా,గాంధీ జయంతి ఒకే రోజు రావడం జయంతి రోజు డ్రై డే కావడం మందు మాంసం అమ్మకూడదని నిబంధనల ఉంటాయని జనాలు ముందే జాగ్రత్తపడ్డారు.రెండురోజుల ముందు నుంచే కొనుగోళ్ల చేయడంతో వైన్ షాపుల ముందు మందుబాబులు ఎగబడ్డారు.దీంతో వరుసగా 3 రోజులు మద్యం దుకాణాలు స్టాక్ మొత్తం అమ్ముడుపోయిందనే చెప్పుకోవచ్చు...ఏది ఏమైనా ఈ సారి దసరా పండుగ కిక్కు మాత్రం యధావిధిగా కొనసాగింది.రియల్ వ్యాపారం లేకపోయినా,డబ్బులన్నీ క్రిప్టో లో పెట్టి మోసపోయిన జనం మాత్రం యధావిధిగా పండుగ జరుపుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.



## అక్రమ ఇసుక రవాణా.. యదేచ్చగా మట్టి తవ్వకాలు

### జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో ఇసుక రవాణా తో పాటు మట్టి అక్రమ తవ్వకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి గ్రామ శివారులోని గుట్టలను అక్రమ తవ్వకాలు చేస్తూ కొందరు దర్జాగా మట్టి దందాను కొనసాగిస్తున్నారు జగిత్యాల మండలానికి చెందిన మట్టి మాఫియా ఈ అక్రమ తవ్వకాలు జోరుగా చేపడుతు గుట్టలను విచ్చలవిడిగా జెసిబిలతో తోడేస్తూ రోజుల తరబడి వందల కోద్దీ ట్రిప్పులు అవసరమైన వారికి రవాణా చేస్తూ లక్షలు గడిస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు పట్టించు కోవలసిన స్థానిక అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు ఇదిలా ఉండగా సెలవు రోజుల్లో మట్టి ఇసుక అక్రమంగా తరలించే అక్రమ దారులు రెచ్చిపోతున్నారు ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు రోజున అదును చూసి సెలవు రోజు కావడం అధికార యంత్రాంగం ఉండకపోవడంతో వారికి వరంగా మారుతోంది నేరుగా పట్టపగలే మట్టి తవ్వకాలను చేపడుతున్నారు దాదాపు మండల రూరల్ గ్రామల వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది మండలంలోని కల్లెడ అనంతారం నర్సింగాపూర్ లక్ష్మీ పూర్ ఇలా చాలా గ్రామాలలో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు ట్రాక్టర్ లో మట్టిని ఇసుక పరిమితికి మించి నింపడం ప్రమాదకరంగా డ్రైవ్ చేస్తూ వెళ్లడంతో రోడ్లు పాడవుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు కొన్ని గ్రామాలలో ఈ అక్రమ రవాణాను గ్రామస్తులు అడ్డుకుంటున్న అధికారులు మాత్రం స్పందించడం లేదు ప్రకృతి పరంగా ఏర్పడిన మట్టిని ఇసుకను అక్రమంగా అమ్ముకొని చేయడంతో పర్యావరణం దెబ్బ తినడంతో పాటు గుట్టలు కనుమరుగవుతాయని కొందరు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అటూ ఇసుక ఇటూ మట్టి తవ్వకాలపై ఉన్నతాధికారులు స్పందించి ఇసుక,మట్టి రవాణా పై గట్టి చర్యలు చేపట్టి పర్యావరణాన్ని కాపాడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు

### పట్టించుకోని అధికారులు





# సెకిల్ సెల్ వ్యాధితో బాధపడుతూ కొడుకు మరణం

## అదే సమస్యతో కూతురు సీరియస్

ధర్మపురి, ప్రభాతవార్త:

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద దంపతులు....వారికి ఓ కూతురు,ఓ కుమారుడు ఉండగా,కూలి పని చేసుకుంటూ పిల్లల్ని సాకుతున్నారు, కాగా ఇరువురు పిల్లలు గత కొంతకాలం నుండి సెకిల్ సెల్ వ్యాధితో బాధపడుతుండగా, శుక్రవారం కుమారుడు చికిత్స పొందుతూ మరణించాడు. బాలుడి మరణంతో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగి ఉండగానే కూతురు పరిస్థితి విషమించడంతో సదరు బాలికను హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి తీసుకువెళ్లారు.వివరాలిలా ఉన్నాయి. ధర్మపురి మండలం ,నక్కల పేట గ్రామానికి చెందిన నల్ల శేఖర్,వసంత దంపతుల కూతురు హిందూ, కుమారుడు సన్నీ (10) లు కొంతకాలం నుండి సెకిల్ సెల్ వ్యాధితో బాధపడుతున్నారు. తల్లిదండ్రులు కూలి పని చేస్తూ,వచ్చే డబ్బులతో పూట గడవడమే కష్టమైన స్థితిలో పిల్లల వైద్యం మరింత భారంగా మారింది. ఇదిలా ఉండగా కుమారుడు సన్నీ ఆరోగ్య పరిస్థితి కొద్దిరోజుల క్రితం తీవ్రంగా మారగా వరంగల్ లోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మరణించగా,కూతురు హిందూ పరిస్థితి సీరియస్ అవడంతో వెంటనే ఆమెను హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. పూణేలో వ్యాపారం చేస్తున్న నక్కల పేట గ్రామానికి చెందిన గంజాయిల చంద్రకాంత్ వీరి దీనస్థితి పట్ల స్పందించి బాలిక వైద్య ఖర్చులకోసం రూ.10 వేలు విరాళంగా పంపించారు. అలాగే తమ కూతురు వైద్యం కోసం దాతలు ముందుకు రావాలని బాలిక తల్లిదండ్రులు కోరుతున్నారు. సాయం అందించాలనుకున్న దాతలు సదరు బాలిక తల్లి వసంత ఫోన్ పే 8374891920 నంబర్ కు పంపించాలని వారు కోరుతున్నారు.



## చికిత్స పొందుతూ యువకుడు మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ మనస్తాపం చెంది క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన గొల్లపల్లి మండలంలోని రాపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాపల్లికి చెందిన కల్లేపల్లి హరీష్ (34) ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు మంగళ వారం ఇంట్లో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారకమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు గమనించిన కుటుంబ సభ్యులు జగిత్యాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. భార్య గౌతమి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడు చందోలిలోని మెగా కంపెనీలో సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్నాడు మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు కుటుంబాన్ని ప్రభుత్వ ఆదుకోవాలనీ స్థానికులు కోరారు.

## ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్న వృద్ధురాలికి కౌన్సిలింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:




గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్ధురాలు శుక్రవారం తన పిల్లలు పట్టించుకోవడం లేదు అని వాళ్లకు నేను భారంగా ఉండటం ఎందుకు అని మనస్తాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణయించుకుని ఆటో ఎక్కి డ్రైవర్ కి గోదావరి నది వద్దకు వెళ్ళాలి నేను చనిపోతా అని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకొచ్చాడు. రిసెప్షన్ సిబ్బంది వృద్ధురాలును ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డికి కల్పించగా సీఐ వృద్ధురాలుకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ఎలిగేడు జెడ్పిటిసి రేసులో కొక్కిరాల మహేశ్వరరావు

### కాంగ్రెస్ టికెట్ రేసులో ముందంజ

ప్రభాతవార్త పెద్దపల్లి:

ఎలిగేడు జెడ్పిటిసి ఓసి జనరల్ కు కేటాయించడంతో కాంగ్రెస్లో టికెట్ల పోటీ పెరిగింది ఎలిగేడు మండలం దులిగట్ట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దూళికట్ట సింగిల్ విండో మాజీ చైర్మన్ కొక్కిరాల మహేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడుప పార్టీలో ఉన్న పార్టీ ఆదేశానుసారం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసే నాయకుడిగా పేరు ఉన్న మహేశ్వరావు కు టికెట్ ఇస్తే గెలిపించి తీరుద్దామని అనుచరులు గంటపదంగా చెబుతున్నారుమహేశ్వరరావుకు 20 సంవత్సరాల తర్వాత రాజకీయ అవకాశం వస్తే ఎలాగైనా జెడ్పిటిసి గా పోటీ చేసి గెలిపించాలని అనుచరులు పట్టుబడుతున్నారు మెజార్టీ ఓటు బలం ఉన్న సామాజిక వర్గానికి చెందిన మహేశ్వరావు మండలంలో ఎవరికైనా పని ఉంటే నిస్వార్థంగా ఎలాంటి ఫలితం ఆశించకుండా పనిచేసే నాయకుడు మహేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయిస్తే జెడ్పిటిసి గా గెలిపించి తీరుతామని మండల ప్రజలు కొంత మంది నాయకులు కార్యకర్తలు తన అనుచరులు గంటపదంగా చెబు తున్నారుప్రజాబలం ఉన్న నాయ కుడిగా మండలంలో మహేశ్వరరావు మంచి పేరు ఉందిమహేశ్వర రావు టికెట్ కేటాయిస్తే పార్టీలకతీతంగా నాయకులు పనిచేసే గెలిపిస్తారని వాదనలు బలంగా వినిపిస్తున్నాయిపార్టీ టికెట్ కేటాయించకపోతే ఇండిపెండెంట్గా నైనా జెడ్పిటిసి గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాడు



## ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను గురువారం జనగామ జిల్లాప్రజలు ఉత్సాహపూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రతీ ఇంటి గుమ్మాలు బంతిపూలు, మామిడాకు తోరణాలు కట్టి అలంకరించగా, ఆలయాలలో వాహనాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వాడ వాడన పెద్దలు పురోహితుల సమక్షంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచుకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ రాజమ హేంద్రనాయక్, ఏసీపీ పండరిచేతన్ నితిన్, ఎస్ఐలు భరత్, రాజేష్ కుమార్, చెన్నకేశవులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మకుంటలో నిర్వ హించిన దసరా పర్వదినం వేడుకలు హుషారుగా సాగాయి. ఈ సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమంలో తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు. ఈకార్య క్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రావణ వధను ప్రారంభించారు. కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## నిడిగొండలో ఘనంగా దసరా సంబురాలు

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామంలో శుక్రవారం దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాత పూజ అనంతరం జమ్మిచెట్టు దగ్గరకు వెళ్ళి ప్రత్యేక పూజలు చేశారు. జమ్మి తెంపుకుని ఒకరినొకరు అలయ్ బలయ్ చేసుకుంటూ సందడి చేశారు. చిన్నపిల్లలు, పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు.

# నేరాలు-దారుణాలు

## గొర్రెల మందపై గుర్తుతెలియని జంతువు దాడి ... 9 గొర్రెలు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త:



మండలంలోని గాజులపల్లె గ్రామంలో గంగుల కనకయ్య గొర్ల మంద పై గుర్తుతెలియని జంతువు గురువారం రాత్రి గొర్ల మంద పై దాడి చేయడంతో 9 గొర్రె పిల్లల పీకలు కొరికి చంపేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన గొర్రెల కాపరి తనకి ఉన్న 50 గోర్లతో తన కుటుంబాన్ని పోసిస్తు జీవనం సాగిస్తున్నాడు గొర్రె పిల్లలే తన జీవనం కాగా ఇప్పుడు వాటినీ గుర్తు తెలియని జంతువు చంపేయటంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకొని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేయాలనీ ఆవేదన వ్యక్తం చేశాడు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని యువకుడు మృతి

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన నేవూరి కుమారస్వామి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూలపల్లి మండలం చీమలపేట గ్రామానికి చెందిన నేవూరి కుమారస్వామి తేలుకుంట గ్రామంలోని భారత్ పెట్రోల్ బంక్ లో గత రెండు సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు రోజులాగే నిన్నటి రోజున ఉదయం 6 గంటలకు పెట్రోల్ బంకులు డ్యూటీకి వెళ్లి మధ్యాహ్నం అందాద ఒంటిగంటకు ఇంటికి వచ్చి అన్నం తిని దసరా సందర్భంగా తన స్నేహితులను కలుసుకొని ఇంటికి వచ్చి మరల సాయంత్రం 6 గంటలకు తన స్నేహితుడైన జెల్లా రాకేష్ పెద్దాపూర్ గ్రామస్తుడిని కలవడానికి వెళ్లానని ఇంటి నుండి వెళ్లి ఇంటికి రావడం లేదు అని రాత్రి అందాద 9 గంటలకు జెల్లా రాకేష్ కు ఫోన్ చేసి నాకు కొడుకు గురించి అడగగా ఇప్పుడే పెద్దాపూర్ నుండి బయలుదేరాడని తెలుపగా రాత్రి నేవూరి మల్లేశం ఫోన్ చేసి తేలుకుంట పెద్దాపూర్ గ్రామాల మధ్యలో దారి మైసమ్మ వద్ద కుమారస్వామికి యాక్సిడెంట్ అయినదని తెలుపగా చీమలపేట వస్తూ మార్గమధ్యలో దారి మైసమ్మ వద్ద బండి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనడం వలన తల పగిలి చనిపోయాడని భార్య నేవూరి అనిత కూతురు నేవూరి స్రవంతి తో వెళ్లి చూడగా తల పగిలి రక్తం మడుగులో పడి చనిపోయి ఉన్నాడు.నా కొడుకుకు యాక్సిడెంట్ అయిన ప్రదేశంలో కోడూరి నవీన్,అడ్డగుంట పరశురాములు అను తేలుకుంట గ్రామస్తులు మొదట చూసి నేవూరి మల్లేశంకు చెప్పగా నాకు యాక్సిడెంట్ గురించి తెలిసినది. నా కొడుకు తన సొంత వాహనం యమహా ఎం టి 15 టీఎస్ 22 కె 1975 పై పెద్దాపూర్ నుండి చీమలపేటకు వస్తూ మధ్యలో దారి మైసమ్మ వద్ద ద్విచక్ర వాహనము అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు ఢీకొనడం వలన తల పగిలి చనిపోయినాడు. వెంటనే నా కొడుకు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినాము. నా కొడుకు మరణం పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదు.మృతుని తండ్రి నేవూరి చంద్రమోళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్ తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



పురుగుల మందు త్రాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పందిళ్ళ గ్రామంలో గురువారం జరిగింది పోలీసులు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన పోతర వీణ శిరీష నెలసరి సమయంలో కడుపునొప్పి భరించలేక ఈనెల 2న రాత్రి పురుగుల మందు సేవించింది సంఘటన చూసిన భర్త సంపత్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు వైద్యులు ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం వైద్యులు కరీంనగర్ కు తరలించారు చికిత్స పొందుతూ ఈనెల 2న శిరీష మరణించింది మృతురాలి తండ్రి రాయమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు మృతురాలికి కూతురు శాన్విక ఉన్నట్లు పోలీసులు తెలిపారు

## ఘనంగా శ్రీ సాయి 107వ పుణ్యవతి వేడుకలు

# సాయి నామ స్మరణలతో మారుమోగిన ఆలయం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో రెండవ షిరిడీగా విరాజుల్లుతున్న శ్రీ సాయి ఆలయంలో సాయిబాబా 107వ పుణ్యతిథి వేడుకలు ఘనంగా జరిగాయి. పుణ్య తిథి సందర్భంగా ఆలయంలో ఉదయం సాయిబాబా మూలవిరాటుకు అభిషేకం, కాగడ హారతి తో కార్యక్రమాలు మొదలుకాగా శేజారథితో పుణ్యతిథి వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టారు. కోరుట్లలోని సాయి క్షేత్రంలో విజయదశమి తెల్లవారు ప్రతి సంవత్సరం జరిగే పుణ్యతిథి సందర్భంగా ఆలయానికి వేల సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు పల్లె సేవ చేపట్టగా, ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడ కృష్ణారావులు పాల్గొని పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. సాయి ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు, దాతలకు ఆలయ పక్షాన స్వామి వారి శేష వస్త్రాలు ప్రసాదం అందించి సన్మానించారు. సాయి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవిల నేతృత్వంలో పోలీస్ సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ చైర్మన్ బాలె నరసయ్య, డైరెక్టర్లతో పాటు ఆలయ సిబ్బంది, భక్తులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు











# కోరుట్ల వార్త



## విజయవంతంగా ముగిసిన నవరాత్రి ఉత్సవాలు

**భీమారం, ప్రభాతవార్త :**

భీమారం మండలంలో నవరాత్రి దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో గురువారం తో ఘనంగా ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు జరిగిన ఈ పండుగ వేడుకల్లో మండల ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలు, ఉల్లాసంతో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక కోలాహలంమండల కేంద్రంతో పాటు మన్నెగూడెం, లింగంపేట, కమ్మరిపేట, వెంకట్రావు పేట్, ఒడ్యాడ్, గోవిందారం అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవీ మండపాలు రంగురంగుల విద్యుత్ దీపాలంకరణతో శోభాయమానంగా వెలిగిపోయాయి. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అమ్మవారికి వివిధ ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చనలు, భజన కార్యక్రమాలు జరిపారు. యువత ఆధ్వర్యంలో పలుచోట్ల అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. శాంతియుత వాతావరణంలో ముగింపువిజయదశమి సందర్భంగా గురువారం ఉదయం నుంచే ప్రజలు నూతన వస్త్రాలు ధరించి, మండపాలకు చేరుకుని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. సాయంకాలం, విజయానికి ప్రతీకగా నిర్వహించే శమీ పూజ (జమ్మి చెట్టుకు పూజ) కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని, ఆయుధ పూజలు నిర్వహించారు. పెద్దలు, యువకులు ఒకరికొకరు ఖిదసరా శుభాకాంక్షలుఖి తెలుపుకుంటూ పండుగ సంతోషాన్ని పంచుకున్నారు. ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని అనేక గ్రామాల్లో రావణ దహనం కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ ఉత్సవాలు తొమ్మిది రోజులపాటు శాంతియుత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయని, ప్రజలందరిలో ఆధ్యాత్మికతను, ఉల్లాసాన్ని నింపాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. భీమారం మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలు విజయవంతంగా ముగియడంతో గ్రామాల్లో పండుగ సందడి తగ్గింది.



## కనుల పండుగగా విజయదశమి వేడుకలు

**కోరుట్ల, ప్రభాతవార్త**

పవిత్ర ఆశ్వీయుజ శుద్ధ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో విజయదశమి వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని అతి పురాతనమైన ఆలయం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేక అర్చనలు చేపట్టగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణతో పాటు పట్టణ శివారులోని జంబిగద్దె వద్ద గల జమ్మి చెట్టు వద్దకు స్వామి వారు అశ్వ వాహనంపై ఊరేగింపుగా వెళ్లి జమ్మి చెట్టు వద్ద ఆయుధ, సమీ పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు "శమీ శమవతే పాపం... శమీ శత్రువినాశనం... అర్జునస్య ధనుర్ధారీ.... రామస్య ప్రియదర్శినే.... " అంటూ జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకొని ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. విజయదశమి సందర్భంగా పట్టణంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. కౌరవులపై పాండవుల విజయానికి గుర్తుగా నిలిచిన జమ్మి చెట్టుని ఆకులను కోసి ఒకరు ఒకరు పంచుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. దేవి శరన్నవ్రోత్సవ భాగంగా గత 11 రోజులుగా జరుగుతున్న దుర్గా నవరాత్రుల ముగింపు ఉద్వాసన పూజలతో నవరాత్రులు ముగిశాయి. స్థానిక గడి గురించి ప్రాంతంలో పలు దుర్గామాతల నిర్వహకులు ఏర్పాటు చేసిన మహిషి సంహరణ కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకుంది. దసరా ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు చేపట్టి ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకున్నారు.











# కాంగ్రెస్ దగ్గర డబ్బుంటే బిఆర్ఎస్ వెంట ప్రజలు ఉన్నారు:

## 100శాతం గెలుపు బిఆర్ఎస్ అభ్యర్థులదే: రేగా

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిన పలువురు

**దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ దగ్గర డబ్బుంటే బిఆర్ఎస్ పార్టీ వెంట ప్రజలు ఉన్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు రేగా కాంతారావు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పార్కెలగండిలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలపై మండల అద్యక్షులు దొడ్డా రమేష్ అద్యక్షతన బిఆర్ఎస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రేగా కాంతారావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్ళాలంటే కాంగ్రెస్ పార్టీ దడుస్తుందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సొమ్మును వేరే రాష్ట్రాలకు పంచుతున్నారని రేగా ఆరోపించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 100శాతం



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులదే గెలుపు అని అన్నారు. అనంతరం అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ మోసం చేయడమే కాంగ్రెస్ నైజం అని అన్నారు. ఏ మొహం పెట్టుకొని స్థానిక సంస్థల ఎన్నికలకు ఓట్లు అడుగుతారని కాంగ్రెస్‌ను ఆయన ప్రశ్నించారు. 100రోజుల్లో అమలు చేస్తామన్న హామీల సంగతి ఏమైందని ప్రశ్నించారు. ఈక్రమంలో ప్రతీ ఇంటికి కాంగ్రెస్ బాకీ కార్డులు వివరించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా





మండలంలోని పట్వారిగూడెం పంచాయతీకి చెందిన బుల్లా నాగరాజు, వాడె వసంత్, కొమరం వెంకటేశ్వరరావు, కుర్సం మారప్ప, కాసిని బాలాజీ, బందెల నాగరాజు గణేష్‌పాడు నుండి ఎర్రగొర్ల సాయి, దురదపాడుకు చెందిన కుర్సం కవితలు రేగా సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరారు. కాగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రావు జోగేశ్వరావు, నాయకులు సోయం వీరభద్రం, సున్నం నాగమణి, దారా మల్లిఖార్జునరావు, దారా యుగంధర్, అబ్దుల్‌జిన్నా, అంకత ఉమామహేశ్వరరావు, గాజుబోయిన ఏసుబాబు, జలగం వాసు, రావుల శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, రావూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా వేడుకలు

## దేవస్థాన అర్చకులకు ఘన సన్మానం

## ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం

## నేడు నిమజ్జన కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

అశ్వారావుపేటలో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 50వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. విజయదశమి పురస్కరించుకొని అమ్మవారు భక్తులకు శ్రీ రాజరాజేశ్వరి, శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమివ్వగా భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం శమీ పూజ జరిపారు. ఈ క్రమంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించిన అర్చకులకు దేవస్థాన కమిటి, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇదిలా ఉండగా స్థానిక రామాలయం గుడి వద్ద విజయ దశమి సందర్భంగా రావణ దహన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపారు. పలువురు భక్తులు సంతోషంగా తిలకించారు. ఘనంగా మహా అన్నదానం: 50వ శరన్నవరాత్రి వేడుకల నేపథ్యంలో అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు జరిపి మద్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా పలువురు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, దేవస్థాన అద్యక్షులు, దేవస్థాన కమిటి సభ్యులు, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా నేడు అనగా శనివారం మద్యాహ్నం 1గంట నుండి మేళ తాళాలతో అమ్మవారి ఊరేగింపు నిమజ్జనం కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ కోరింది.



# నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

## అమ్మవార్లకు పూజలు చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

విజయదశమి పురష్కరించుకొని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండలంలోని పలు దేవాలయాలను దర్శించుకొని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని పూజలు చేశారు. దశమి నేపథ్యంలో మండంలోని నాచారం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ లక్షి మ్మనర్సింహస్వామి జగదాంబ సమేత జయలింగేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే పూజలు చేశారు. అదే విధంగా వడ్లగూడెంలోని స్వయంభు దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో జారె పాల్గొన్నారు. మహిళలతో కలిసి ఆయన ఆడిపాడారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సాంప్రదాయాలు, ఆచారాలు ప్రకృతితో మన అనుబంధానికి ప్రతీక అని అన్నారు. విజయదశమి పండుగ చెడుపై మంచి గెలిచిన రోజుగా అందరికి స్పూర్తిగా నిలస్తుందన్నారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.



# గ్రామస్థాయిలో పార్టీ బలంగా ఉండాలి -ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

గ్రామ స్థాయిలో పార్టీ బలంగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేవంలో జారె మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటడమే మన ఏకైక లక్ష ్యం అని పిల ుపునిచ్చారు. ముందున్న జడ్పీటీసీ ఎంపీటీసీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించేందుకు విధివిధానాల గురించి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సంతాపం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మృతి పట్ల ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి గౌరవ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే కాలనీలో దామోదర్ రెడ్డి స్వగృహంలో ఆయన పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూ...నల్గొండ జిల్లాలో నాలుగు దశాబ్దాలకుపైగా ప్రజలకు అంకితభావంతో సేవలందించిన దామోదర్‌రెడ్డి గారు సూర్యాపేట, తుంగతుర్తి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని మంత్రి గుర్తుచేశారు. పల్లె సమస్యలనుంచి జిల్లా అభివృద్ధి వరకు ఆయన కృషి విశిష్టమని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు శ్రీరామసాగర్ జలాలను తరలించేందుకు చేసిన కృషి, నీటిపారుదల ప్రాజెక్టుల కోసం నిస్వార్థంగా పోరాడిన త్యాగం చిరస్మరణీయమని మంత్రి స్మరించారు. 1985 నుండి 2009 వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడం ఆయన ప్రజాభిమానానికి నిదర్శనమని అన్నారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో ఐటీ శాఖ మంత్రిగా రాష్ట్రానికి నూతన దిశ చూపారని తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులతోనూ, ప్రజలతోనూ సమాన హృదయంతో మెలగడం దామోదర్‌రెడ్డి గారి విశిష్ట లక్షణమని, ఆయన నిష్కళంక స్వభావం, సాధుస్వభావం, ప్రజల పట్ల నిబద్ధత ఈ తరానికీ ఆదర్శమని మంత్రి అభిప్రాయపడ్డారు. దామోదర్‌రెడ్డి గారి మృతి కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాకుండా, ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర రాజకీయాలకు కూడా పెద్ద లోటు అని మంత్రి పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో రాంరెడ్డి కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని, ఆ పరమాత్మ దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని గౌరవ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష ్మణ్ గారు ప్రార్థించారు., నల్గొండ జిల్లాలో కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉన్న.. దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని ఒంటి చేత్తో.. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా.. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అన్ని స్థానాల్లో అభ్యర్థుల గెలుపుకు విశేషంగా కృషి చేశారనీ గుర్తు చేసారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా ఆయన రాష్ట్రమంతా యూత్ కాంగ్రెస్ కు ఆదర్శంగా నిలిచి యువతను కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆయన విశేషంగా కృషి చేశారు. మొట్టమొదటిసారిగా ఆయన ప్రస్థానం తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యేగా మొదలైందన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ సభ్యులు

**రుద్రంగి ప్రభాతవార్త:**



రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద గురువారం రుద్రంగి యూత్ కాంగ్రెస్ సభ్యులు మాడిశెట్టి అభిలాష్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూదరి మహిపాల్, ఆకుల గగన్, చేలుకల శ్రీకాంత్, పూ దరి ప్రశాంత్, లింగం మనీ, గట్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్

**మల్లాపూర్,ప్రభాతవార్త:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన కుటుంబ సభ్యులతో కలిసి విజయ దశమి వేడుకల్లో పాల్గొనడానికి తన స్వగ్రామం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి వచ్చారు. ఈవేడుకల్లో గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు కలెక్టర్‌ను కలిసి జమ్మి ఆకు అందించి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుదీప్ యువకులనుద్దేశించి మాట్లాడుతూ యువత సెల్ ఫోన్లు, దురలవాట్లకు బానిసలు కావద్దని చదువుపట్ల దృష్టి పెట్టాలని, చదువే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని ఉద్బోధించారు. గురువారం రాత్రి గ్రామంలో జరిగిన దుర్గామాత శోభాయాత్ర లో పాల్గొని పూజలు నిర్వహించగా, అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, కొత్తపల్లి రాజారెడ్డి, రాజేందర్, కట్కం నర్సారెడ్డి, మైలారం సురేష్, అజయ్, బాలసాని లక్ష్మీ  ్మనారాయణ, సురకంటి హనుమాండ్లు,



బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుజ్జెరి శ్రీనివాస్, బర్ల మల్లేష్, విష్ణువర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## అయ్యప్ప స్వామి ఆలయంలో విజయదశమి వేడుకలు

**మెట్‌పల్లి ర్బన్,ప్రభాతవార్త:**



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం విజయదశమి వేడుకలు ఘణంగ జరిగాయి. ఈసందర్భంగా అలయ వ్యవస్థపకులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు పాల్గొన్ని శమి వృక్షంకు,అలయంలో ప్రత్యేక పుజలు నిర్వహించారు.అనతరం జంబి కోట్టీ విజయదశమి బంగారం అందిచుకోని అలాయి బిలాయి తీసుకున్నారు.అనతరం అలయకమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే,ఆలయ వ్యవస్థాపకుడిని సన్మాణించారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్,కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయ గురుస్వామి మంత్రి అంజయ్య,ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్,కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్, సహయ కార్యదర్శి చిలమంతుల శివ,చెపురి రాము,పడిగెల నరేంధర్,కాటిపెళ్ళి అదిరెడ్డి,అవుట్ల లక్ష ్మణ్,నోముల లక్ష ్మరెడ్డి,జెడి సుమన్ ,అర్చకులు అశోక్ శర్మ,శుక్లాసాగర్ శర్మ,కోటగిరి గంగశ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



మండలంలోని ఎర్దండి గ్రామానికి చెందిన వాకమల్ల వెంకటేష్ 33 సంవత్సరాలు అను అతడు గ్రామ శివారులో ఉన్న చెరువుల పడి మృతి చెందినట్లు ఇబ్రహీంపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాల క్రితం ఆంధ్ర నుంచి ఎర్దండి కి వచ్చి గ్రామంలో స్థిరపడినాడు. ఆయన కమ్మర్పల్లి మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మేస్త్రిగా పనిచేసుకుంటూ ఉంటున్నాడు. ఈ క్రమంలో ఈనెల 30న మధ్యాహ్న సమయంలో మద్యం సేవించి ఇంటికి వచ్చి అతని భార్యని మరల డబ్బులు ఇవ్వాలని అడగగా లేవు అని ఆమె చెప్పినందుకు కోపంతో నేను బషీరాబాద్ కు వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లిపోయాడు. అప్పటినుండి మరల ఇంటికి తిరిగి రాలేదు అతని భార్య మృతుడు బషీర్బాది గ్రామానికి వెళ్లి ఉంటాడని అనుకొంది. కాగా శుక్రవారం ఎర్దండి గ్రామానికి చెందిన బంటు రాములు అనే వ్యక్తి గ్రామ శివారులో ఉన్న చెరువు వద్ద శవం తేలియాడుతున్నందున చూసి సమాచారం ఇవ్వగా అది వాకమల వెంకటేష్ మృతదేహం అతని భార్య వచ్చి మృతదేహాన్ని గుర్తించి ఈత రాకపోవడంతో తగిన మైకంలో చెరువుల పడి మరణించినట్లు ఆమె వివరించారు. మృతునీ మరణం పై ఎలాంటి అనుమానం లేదని వెంకటేష్ భార్య రాజమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ సభ్యులు



**రుద్రంగి ప్రభాతవార్త:**

రుద్రంగి మండల కేంద్రంలోని హనుమాన్ టెంపుల్ వద్ద గురువారం రుద్రంగి యూత్ కాంగ్రెస్ సభ్యులు మాడిశెట్టి అభిలాష్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూదరి మహిపాల్, ఆకుల గగన్, చేలుకల శ్రీకాంత్, పూ దరి ప్రశాంత్, లింగం మనీ, గట్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో నెలకొల్పిన వృషభ ధ్వజ స్తంభం

**వేములవాడ, ప్రభాతవార్త:**





ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన బీమేశ్వర ఆలయంలో గురువారం వృషభ ధ్వజ స్తంభాన్ని ఆలయ అధికారులు ఏర్పాటు చేశారు. రాజరాజేశ్వర స్వామి ఆలయంలో రూ.76కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఆలయ అభివృద్ధి పనుల నేపథ్యంలో భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పించనున్నారు. గురువారం కోడె మొక్కుల కోసం వృషభ ధ్వజ స్తంబాన్ని నెలకొల్పారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్నందున భీమన్న ఆలయంలో కోడె మొక్కులకు ఏర్పాటు చేశామన్నారు. భక్తులు గమనించి, ఆలయంలో మొక్కులను తీర్చుకోవాలని కోరారు.

## ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదు

**ఏసీపీ గజ్జి కృష్ణ**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**

మావోయిస్టులు ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదని జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని ఏసిపి గజ్జి కృష్ణ అన్నారు గురువారం మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి గ్రామమైన కిష్టంపేటలో రాజిరెడ్డి తల్లి వీరమ్మ ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏసీబీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ ఉన్న ఊరును కన్నతల్లి తండ్రులను విడిచి అడవిలో ఉండి సాధించేదేమీ లేదన్నారు రాజిరెడ్డి లొంగిపోయి వృద్ధాప్యంలో ఉన్న తల్లి వీరమ్మ యోగక్షేమాల చూడాలన్నారు లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే రివార్డుతోపాటు ఉపాధి కల్పిస్తామన్నారు అనంతరం వీరమ్మకు దసరా పండుగ సందర్భంగా బట్టలు పండ్లు బియ్యం అందించారు ఆయన వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై  వెంకటేశులు ఉన్నారు



## ఉరి వేసుకుని నవవధువు ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం,ప్రభాతవార్త :**



నవ వధువు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎద్దండి గ్రామానికి చెందిన అల్లెపు గంగోత్రి (22) అను ఆమె అదే గ్రామానికి చెందిన అల్లెపు సంతోష్ ఇరువురు ప్రేమించుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో గతనెల 26న వివాహం చేసుకున్నారు. దసరా పండుగ సందర్భంగా మృతురాలి తల్లి ఇంటికి వచ్చారు.రాత్రి అందరూ కలిసి భోజనం చేస్తుండగా మృతురాలికి,ఆమె భర్త సంతోష్ లకు చిన్న గొడవ జరిగింది. తర్వాత ఇద్దరు కలిసి మృతురాలి భర్త ఇంటికి వెళ్ళినారు. శుక్రవారం గంగోత్రి ఇంట్లో దూలానికి చున్నీతో ఉరి పెట్టుకుని మరణించినట్లు భర్త సంతోష్ తెలుపగా,మృతురాలి తల్లి బోదాసు శారద వెళ్లి చూసేసరికి మృతురాలు అప్పటికే మరణించినదని,ఆమె మృతి నిన్న జరిగిన గొడవకి మనస్థాపం చెంది ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని,లేదా సంతోష్ వారి ఇంటికి వెళ్లిన తర్వాత ఏదైనా చేయడం వల్ల ఇతర కారణాలతో మరణించి ఉన్నట్లు అనుమానంగా ఉందని మృతురాలి తల్లి అయిన బోధసు శారద ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.కాగా ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వరప్రసాద్ పంచనామ నిర్వహించి, మృతదేహాన్ని రక్త సంబంధికులకు అప్పగించడం జరిగిందని వివరించారు.

## ఘనంగా ఆయుధపూజ

**బచ్చన్నపేట, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం బచ్చన్నపేట పోలీస్‌స్టేషన్ కార్యాలయంలో ఎస్సై హమీద్ ఆధ్వర్యంలో ఆయుధపూజ, దుర్గామాత అమ్మవారి పూజతో పాటు, ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్‌స్టేషన్లో పనిచేసే సిబ్బందికి శమీప త్రాలను అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త:

మహాత్మాగాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గాంధీజీ చిత్రపటానికిఅదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి, నివాళులర్పించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ సేవలను కొనియాడారు. ఆ మహనీయుడి బాటలో ముందుకు సాగాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి తహసిల్దార్ జయంత్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

శ్రీ లక్ష్మీ ్మ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం ఆలయంలో ఉదయం ఉదయం నుండి ఆరాధన సేవా కాలం ధ్వజకుంభారాధన నిత్య పూజలు నిర్వహించి, గరుడ వాహనంపై స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఎదుర్కోలు కళ్యాణోత్సవం నిర్వహించారు. హనుమంత వాహనంపై శ్రీవారి ఊరేగింపుని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగీతం శ్రీనివాస్, అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## యుప్ టివి అధినేత స్వగృహంలో దసరా వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి స్వగృహంలో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితుడు సతీష్ ఆధ్వర్యంలో శమి వృక్షాన్ని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశాడు. ఉదయ్ నందన్ రెడ్డి తో పాటు గ్రామంలోని వివిధ కులాల పెద్దమనసులు పూజలో పాల్గొన్నారు. జమ్మి ఆకును తీసుకొని ఒకరిని ఒకరు పరస్పరంగా అభినందనలు తెలిపారు.

### మెరుగైన విద్యతోనే ప్రయోజకులవుతారు....

మెరుగైన విద్యతోనే విద్యార్థులు డాక్టర్లు, కలెక్టర్లు, ఇంజనీర్లు గా ప్రయోజకులవుతారని యుప్ టివి సిఈఓ ఉదయ్ నందన్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులు 6 వ తరగతి నుండే విద్య పై పట్టుదలతో చదివితే సాధించని ఏది లేదని అన్నారు. మెరుగైన విద్యా కోసం త్వరలో గ్రామంలో ఉచితంగా విద్యార్థులకు ఆన్‌లైన్ కోచింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీనికి ముందు మండల కేంద్రానికి చెందిన బత్తిని సహస్రిని తో పాటు మరి కొందరు చేసిన నృత్య ప్రదర్శన గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకొంది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి దాసరపు ప్రభాకర్, వెన్నంపెల్లి నారాయణ, బాబన్న, నాగన్న, సమ్మిరెడ్డి, మంతెన శ్రీధర్, సమీండ్ల చిట్టి, తాళ్ళపల్లి కుమార స్వామి, రాకేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి బాధాకరం

తుంగతుర్తి. అక్టోబర్ 3 ప్రభాతవార్త.

సీనియర్ నేత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి(73) కన్నుమూశారు గత కొంతకాలంగా అస్వస్థతో ఉన్న దామోదర్ రెడ్డి ఎక్కువగా తన స్వగృహం తుంగతుర్తి లోనే ఉంటున్నారు ఆరోగ్య విషయంలో మాత్రమే హైదరాబాద్ కు వెళ్లి వస్తు న్నారు అనారోగ్య సమస్యతో కొద్ది నెలల ుగా రాజకీయాలకు దూ రంగా ఉన్నారు ఇటీవల ఆరోగ్యం ఇబ్బందికరంగా మారడంతో హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రిలో చేర్పించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 10 గంటలకు దామోదర్ రెడ్డి తుది శ్వాస విడిచారు దామోదర్ రెడ్డి భౌతిక కాయాన్ని తుంగతుర్తి లోని స్వగృహానికి శుక్రవారం రాత్రికి తరలించనున్నట్లు పార్టీ నాయకులు చెప్తున్నారు తుంగతుర్తి లోని దామోదర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు శనివారం జరుగుతాయని పార్టీ వర్గాలు తెలిపాయి కాగా దామోదర్ రెడ్డి 1952 సెప్టెంబర్ 14న ఖమ్మం జిల్లా పాత లింగాలకు చెందిన రామ్ రెడ్డి నారాయణరెడ్డి కమలమ్మ దంపతులకు ఆరవ సంతానంగా జన్మించారు దామోదర్ రెడ్డికి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి గోపాల్ రెడ్డి కృష్ణారెడ్డి సోదరులు ఉన్నారు నలుగురు సోదరీమణులు జానకి దేవి సుగుణ దేవి జయప్రద దేవి విజితాదేవిలు కాగా దామోదర్ రెడ్డి భార్య వరూధిని దేవి కొన్నేళ్ల క్రితం మరణించారు దామోదర్ రెడ్డి కుమారుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో దామోదర్ రెడ్డి చెరగని ముద్ర వేశారు దామోదర్ రెడ్డి మాటకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరుగులేదు అన్ని పార్టీల ప్రముఖ నేతల నుండి కార్యకర్తల వరకు దామోదర్ రెడ్డిని టైగర్ అని పిలిచేవారు ఐదు దశాబ్దాలుగా తనదైన శైలిలో రాజకీయ నేతగా చలామణి అయిన టైగర్ దామన్న మృతి తుంగతుర్తి , సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

:సిరిసిల్ల పట్టణంలోని బిజెపి ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. గురువారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ "మహాత్మా గాంధీ ఆలోచనలు, ఆయన చూపిన సత్యం-అహింసా మార్గం ఇవాళ కూడా సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన ఆశయాలను మనం ఆచరణలో పెట్టడం ద్వారానే నిజమైన నివాళులు అర్పించినట్టవుతుంది. గాంధీ సిద్ధాంతాలను ప్రజల మధ్యకు తీసుకువెళ్లడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన రాంప్రసాద్ , పట్టణ ఉపాధ్యక్షులు మోర శ్రీహరి, నరసయ్య, దేవరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, పట్టణ అధికార ప్రతినిధి చొప్పదండి శ్రీనివాస్, దూడం సురేష్, నాయకులు చొక్కి శ్రీనివాస్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, సాగర్, ఆకునూరి బాల్ రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా దసరా వేడుకలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

:జిల్లా కేంద్రంలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం విజయదశమి సందర్భంగా పలు ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వాహన పూజలు నిర్వహించారు. సాయంత్రం రామ్ లీలా మైదానంలో రావణ దహనం చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే , మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడెపు రవీందర్ , చేపూరి శ్రీనివాస్, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ స్థానిక ఎన్నికల పై దిశా నిర్దేశం

-- హుజురాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం!... ప్రణవ్....

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కొద్దిరోజుల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి, గ్రామపంచాయతి ఎన్నికలలో అనుసరించాల్సిన తీరుతెన్నులపై శుక్రవారం సాయంత్రం హైదారాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో జరిగిన సన్నాహక సమావేశం రాష్ట్రమంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు కవ్వం సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం పై రాష్ట్ర మంత్రులు ప్రత్యేక ఫోకస్ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యవహరించాల్సిన తీరుతెన్నులపై ప్రత్యేక సూచనలు చేశారు. నియోజకవర్గంలోని 108 గ్రామపంచాయతీల్లో తీసుకోవాల్సిన వ్యూహాలు, ప్రతి వ్యూహాలపై గెలుపు గుర్రాల కోసం కసరత్తు పూర్తి అయిందని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో జరగబోయే పనులను 5 మండలాలలోని ప్రజలకు వివరించి ఓట్లు ఆశిస్తామని, ఇప్పటికే నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజల సంపూర్ణ మద్ధతు ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని, 5 ఎంపిపిలు, 5 జడ్పీటిసిలు, 100 కు పైగా గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఇంచార్జ మంత్రికి, సమావేశంలో పాల్గొన్న అమాత్యులు ఇంచార్జీ తుమ్మల నాగేశ్వర్ రావుకి విజయం పై పూర్తి భరోసా కల్పించారు.

## దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్ అక్టోబర్ 03 ప్రభాతవార్త...

మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు అని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు పెల్లి అంజయ్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి అనంతరం మాట్లాడుతూ తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గానికి ఎస్సారెస్పీ నీళ్లు తెచ్చిన ఘనత దామోదర్ రెడ్డికే దక్కుతుందని దామోదర్ రెడ్డి అకాల మరణం కాంగ్రెస్ తో పాటు రెండు నియోజకవర్గాల ప్రజలకు తీరని లోటు అని అన్నారు వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు నివాళులర్పించారు




## ఘనంగా గాంధీ జయంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారము గంభీరావుపేట మండలలో ఘనంగా జరిగాయి. జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్రానికి పోరాడిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనుముల రాజేందర్, ఎంపీఓ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది సత్యం, గౌస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

విజయదశమి పర్వదిన వేడుకలు గురువారం గంభీరావుపేట మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. దసరా వేడుకలు పురస్కరించుకుని శమీ పూజ నిర్వహించి ఒకరినొకరు బంగారాన్ని పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శమీ పూజ అనంతరం మైససురుని దహనం చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు దసరా వేడుకల్లో పాల్గొని దుర్గామాతను దర్శించుకున్నారు.

## ఇల్లంతకుంటలో గాంధీ జయంతి వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారము ఇల్లంతకుంట మండలలో ఘనంగా జరిగాయి.జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశ స్వాతంత్రానికి పోరాడిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అని కొనియాడారు.ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మురళి,రవీందర్ రెడ్డి,అమర్,హరికృష్ణారెడ్డి, వేణు,శంకర్,రాంకిషన్,రాము తదితరులు పాల్గొన్నారు.

## యాదవ ఉద్యోగుల ఆత్మీయ సన్మాన సభ

నూతనకల్.. అక్టోబర్ 03 ప్రభాతవార్త.

.మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలోని శ్రీకృష్ణ యాదవ సంఘ భవనంలో శుక్రవారం యాదవ ఉద్యోగుల ఆత్మీయ సన్మాన సభను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 17 మంది యాదవ ఉద్యోగులందరినీ గ్రామ యాదవులందరూ కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు యువతరానికి ఆదర్శ సందేశం ఇచ్చి చైతన్యపరిచారు.ఈ కార్యక్రమంలో తాళ్ల సింగారం గ్రామ యాదవ సంఘం పెద్దలు, యాదవ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తిరుమలగిరి అక్టోబర్ 3 ప్రభాతవార్త.

తిరుమలగిరి ప్రాంత ప్రజల కోసం రేపు అనగా ఆదివారం నాడు ఉదయం10:00 నుండి ఆయుష్మాన్ పాలిక్ క్లీన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ బిక్షపతి తెలిపారు ఇట్టి అవకాశాన్ని తిరుమలగిరి చుట్టూ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు సుమారు 10000 వేల రూపాయల విలువ గల టెస్టులు హాయ్ సుమన్ పాలి క్లినిక్ ఆధ్వర్యంలో ఉచితంగా చేస్తారని ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు మెగా వైద్య ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు ఈ సదవకాశాన్ని ఇక్కడి ప్రాంత ప్రజలందరు సద్వినియోగ పరచు కోవాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా వహించి నిండు నూరేళ్లు జీవించాలని ఆయన తెలిపారు.

## మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

సూర్యాపేట, అక్టోబర్ 03, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగ్గాంలో ప్రతి ఒక్కసెక్రెటరీ దున్న శ్యామ్,అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు

దుర్గామాత శోభాయాత్ర, జమ్మి పూజ, మహిషాసుర మర్దనం

వివిధ దుర్గ మాత మంటపాల వారిచే

మహిషాసుర మర్దన నిర్వహణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా కేంద్రంలో దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. గురువారం సాయంత్రం ఆయా దుర్గామంటపాల వారు



ప్రత్యేక వాహనం అలంకరించి దుర్గామాతను శోభాయాత్రగా పట్టణ ప్రధాన వీధుల గుండా స్థానిక జంబిగద్దె వరకు మంగళ వాయిద్యాల నడుమ తీసుకొని రాగా అనంతరం వేలాదిమంది భక్తుల హర్షద్వానాల మధ్య మహిషాసుర మర్ధనము నిర్వహించారు. అమ్మవారి విగ్రహ హస్తము నుండి మహిషాసుర మర్దనము నిర్వహించగా జమ్మి గద్దె స్థలానికి చేరుకున్న భక్తులు చప్పట్లు కొడుతూ కేరింతలతో కార్యక్రమాన్ని తిలకించారు. నవదుర్గా సేవా సమితి, కనకదుర్గ సేవా సమితి ,సువర్ణదుర్గ సేవా సమితి తదితర మంటపాలవారు మహిషాసుర మర్దనం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించారు.

## ఆర్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం

బీర్‌పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని తుంగూరు గ్రామంలో ఆర్.ఎస్.ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విజయదశమి ఉత్సవన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు అంతా కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించి ఆర్ఎస్ఎస్ ప్రాముఖ్యతను ఆర్ఎస్ఎస్ విధివిధానాలను ఆర్ఎస్ఎస్ లో చెరడం వలన యువతకు జరిగే



మేలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోఅర్ఎస్ఎస్ విభాగ్ సేవా ప్రముఖ్ ఆకు రాజేందర్ ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడుతూ ఈ విజయదశిమి నాటికి ఆర్ ఎస్ ఎస్ ప్రారంభించి వంద సంవత్సరాలు పూర్తవుతుందని అన్నారు. సంఘం దేశంలో వేలాది సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ వైభవమే లక్ష్యంగా సంఘం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ ప్రముఖులు మధు కుమార్ ఆచార్యులు, కొండ మల్లేష్ నర్సయ్య, పూదూరి లక్ష్మణ్, రమేష్, తిరుపతి, జెలేందర్ మరియు ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యకర్తలు భవాని దీక్షపరులు తుంగూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం మంజూరు అవడం పట్ల హర్షం వ్యక్తం చేసిన జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



భారత ప్రభుత్వం జగిత్యాల జిల్లాలోని చల్గల్ గ్రామంలో కేంద్రీయ విద్యాలయం మంజూరు చేస్తూ, ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కేంద్రీయ విద్యాలయం తో నాణ్యమైన విద్యాబోధనను జగిత్యాల ప్రాంతంలోని ఉద్యోగుల పిల్లలకు ఆంగ్ల మాధ్యమంలో సీబీఎస్సీ సిలబస్ అందుబాటులోకి తీసుకురావడంతో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం లభిస్తుందన్నారు భారత పౌరులందరికి విద్యనందించాలనే సంకల్పంతో భారత రాజ్యాంగంలో పొందుపర్చిన ఆర్టికల్ 21ఏ, విద్యా హక్కును ప్రాథమిక హక్కుగా పేర్కొన్న నేపథ్యంలో 2009లో అప్పటి యూపీఏ చైర్పర్సన్ సోనియా గాంధీ నేతృత్వంలో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో భారతదేశంలోని 614 ఏళ్ల వయసు పిల్లలందరికీ ఉచిత, నిర్బంద విద్యాబోధన అందించేందుకు, విద్యా హక్కు చట్టాన్ని రూపొందించి, సమాజంలోని అట్టడుగు వర్గాల పిల్లలందరికి విద్యనందించేందుకు బాటలు వేశారు దేశ వ్యాప్తంగా విద్యలో సమానత్వం, జాతీయ సమైక్యత పెంపొందించడంతోపాటు విధి నిర్వహణలో భాగంగా వివిధ ప్రాంతాలకు బదిలీపై తరలివెళ్లే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు స్థిరమైన నాణ్యమైన విద్యనందించాలనే సంకల్పంతో 1963లో ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాలు సీబీఎస్సీ సిలబస్ తో దేశవ్యాప్తంగా నాణ్యమైన విద్యా బోధన అందిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు వరంగా మారిందని జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పిల్లలతోపాటు స్థానికులకు ప్రాధాన్యతతో ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా సౌకర్యాలు కల్పిస్తూ, జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుబాటులోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ఆధ్యాత్మిక శక్తితో మానసిక ప్రశాంతత : డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాసింపేట గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మానసా దేవి ఆలయం ను ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్శన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, మానసా దేవి ఆశీర్వాదాలను పొందారు. ఆలయ పరిసరాలను పరిశీలించి, స్థానిక భక్తుల విశ్వాసం, ఆలయ చారిత్రక ప్రాధాన్యం, ఆధ్యాత్మిక విశిష్టతలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అట్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ – “ఆధ్యాత్మిక శక్తి మనసుకు విశ్వాసం, ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని ప్రసాదిస్తుంది. భౌతిక ఒత్తిడులు, మానసిక ఆందోళనలు తగ్గి మనసు ప్రశాంతతను పొందుతుంది. ఆధ్యాత్మికతను మన రోజువారీ జీవితంలో అనుసరించడం వల్ల మానసిక ఆరోగ్యం బలపడుతుంది. ముఖ్యంగా ఇలాంటి పవిత్రక్షేత్రాల సందర్శన మనలో సానుకూల భావనను కలిగిస్తుంది. శ్రద్ధ, భక్తి, ఆరాధనతో మనసును కట్టిపడేయగలిగితే మానవుడు ఏవిధమైన మానసిక ఒత్తిడినైనా అధిగమించగలడు” అని అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రార్థన, ధ్యానం, పూజలు మన మెదడులోని నాడీ మండలాలకు ప్రశాంతతను అందిస్తాయి. దీని ఫలితంగా రోగనిరోధక శక్తి పెరుగుతుంది, ఆందోళన తగ్గుతుంది, కుటుంబ జీవితం సుఖశాంతులతో నిండుతుంది అని పేర్కొన్నారు.

# జగిత్యాల వార్త



## సీనియర్ సిటీజేన్స్ దసరా సమ్మేళనం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం, అలయ్ బలయ్ కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ, దసరా క్రీడల్లో విజేతలకు హరి ఆశోక్ కుమార్ బహుమతులు అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్ 70 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకులు పంచుకొంటూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ భాయ్, భాయ్ అంటూ ఆలయి బలయ్ తో దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో సర్వమత సోదర, సోదరీ భావం తో అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సిటీజేన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహారావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా అలయి బలయ్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి. హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావ్, కే. సత్యనారాయణ, ఎలమిల్ల సత్తయ్య, ఎం.డి. ఇక్బాల్, సయ్యద్ యూసుఫ్, జాఫర్, వజీర్, , మానాల కిషన్, దేవేందర్ రావు, నారాయణ, సంజీవరావు, కరుణ, జలజ, జిల్లా, డివిజన్, మండలాల సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శిరిడి సాయిబాబా మందిరంలో 120వ పుణ్యతిది వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

స్థానిక బైపాస్ రోడ్ లోని శిరిడి సాయి మందిరంలో బాబా 120వ పుణ్య తిథి పురస్కరించుకొని బాబాకు భక్తులచే పాలాభిషేకం ఘనంగా జరిగిందని సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో ఉదయం ఐదునుండే భక్తులు లైన్లో నిలిచి బాబాకు స్వహస్తాలచే పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాబా మందిరంలో లోకమాత పోచమ్మ తల్లి భజన మండలి రేపల్లె హరికృష్ణ ఆధ్వర్యంలో సంగీత విభారి ఏర్పాటు చేశారు. భక్తులు ఆలపించిన గీతాలు ఆలరించాయి. అన్న ప్రసాద సేవ, దత్త సాయి సేవా సమితి, అయ్యప్ప భజన మండలి గురు స్వామి నీలం దశరథ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ నాటి కార్యక్రమంలో, ఆలయ అర్చకులు గుండయ్య శర్మ, నీరజోపాధ్యాయ, మరియు అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, నాగుల కిషన్ గౌడ్, మారకైలాసం, తవుటు రవిచంద్ర, తి.రామ్ కిషన్ రావు, ౹.పురుషోత్తం రావు, కంచి కిషన్, చిలుకమారి గంగాధర్, యాదగిరి మారుతి రావు, .రామకృష్ణారావు, గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మరియు భక్తులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నప్రసాదం జరిగింది.

## ధర్మపురిలోముగిసిన క్రికెట్ టోర్నీ

ధర్మపురి-ప్రభాతవార్త:

ధర్మపురిలో గత పది రోజులుగా మహాశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి లీగ్స్ క్రికెట్ టోర్నీ శుక్రవారం ముగిసింది. ఇట్టి టోర్నీలో 10 జట్లు పాల్గొనగా, మల్లేష్ జట్టు విజయం సాధించగా, మార్నింగ్ వాకర్స్ జట్టు రన్నరప్ గా నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బుర్ర మనోజ్ కు లభించగా, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కాసారపు రాజుకు లభించింది. గెలిచిన జట్టుకు నగదు బహుమతి తో పాటు కప్స్ ను మాదాసు నికిల్ స్పాన్సర్ చేయగా, రన్నర్స్ జట్టుకు నగదు బహుమతితో పాటు కప్స్ మ్యాన సనత్ స్పాన్సర్ చేశారు. ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించిన జట్టుతో పాటు రన్నర్ జట్టును స్థానికులు అభినందించారు.

# గాంధీ ఆశయాలు ఆచరణీయం. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు మనమందరం కృషి చేయాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా గు రువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గాంధీ మార్గం అందరికీ ఆదర్శమని, ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర ఎంతో ఘనమైనదని, అహింసా మార్గంలోనే స్వాతంత్ర్య సాధించిన మహానేత అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి రమేష్, ముస్కు ఉపేందర్ రెడ్డి, ఒక్కసారి రత్నాకర్ రెడ్డి, కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఒగ్గు దామోదర్, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, ధ్యావ శ్రీనివాస్ రెడ్డి, అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వెంకటి, లింగారెడ్డి, పోలు రాము, రమేష్, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినం వేడుకలు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైదీల సంక్షేమ దినోత్సవం కార్యక్రమమును జిల్లా జైలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా జిల్లా న్యాయమూర్తి సాధన పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి విజయ్ డేని మాట్లాడుతూ గత సంవత్సరం నుండి ఖైదీల సంస్కరణలకు సంక్షేమానికి తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఖైదీల ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు. ఖైదీలకు జైలు నుంచి విడుదలైన తర్వాత ఉపాధి కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవడం ఇతర నేరాలు చేయకుండా ఉండడానికి తోడ్పడుతుంది. ముఖ్యఅతిథిగా వచ్చిన న్యాయమూర్తి సాధన మాట్లాడుతూ ఖైదీలు క్షణికావేశంలో తప్పులు చేసి జైలుకు వస్తున్నారని అలాంటి క్షణికావేశాన్ని అదుపులో ఉంచుకోవాలని జైలు నుండి బయటకు వెళ్లిన తర్వాత కొత్త జీవితం ప్రారంభించి సరియైన మార్గంలో నడవాలని సూచించారు. జైల్లో ఖైదీలకు అందిస్తున్న సౌకర్యాల గురించి సంతృప్తి వ్యక్తం చేస్తూ జైళ్ల శాఖ అధికారులను సిబ్బందిని అభినందించారు. జైల్లో ఖైదీలకు ఎన్ని సౌకర్యాలు కల్పించినా కూడా వారికి మేము నిర్బంధంలో ఉన్న మనే భావన ఉంటుంది. కావున ఖైదీలు నేరాలు చేయకుండా సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. అదేవిధంగా జైళ్ల శాఖ తీసుకుంటున్న సంస్కరణలను, సంక్షేమ కార్యక్రమాల గురించి కొని యాడారు . ఈ కార్యక్రమంలో ఖైదీలందరికి పండ్లను అందజేయడం జరిగి ంది. ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీ లలో గెలుపొందిన ఖైదీలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా జైలు పర్యవేక్షణాధికారి విజయ్ డేని జైలర్, పి. శ్రీనివాస్ బి. రమేష్ డిప్యూటీ జైలర్స్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ . సుధాకర్ రెడ్డి, ఎల్. రమేష్ లీగల్ ఎయిడ్ అడ్వకేట్ టి. మహేష్ గార్డింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోయిన మొబైల్స్ బాధితులకు అందజేత...

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

గత ఆరు నెలల కింద పోగొట్టుకున్న 2 మొబైల్స్ ను సీ ఈ ఐర్ సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంట్ రిజస్టర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితులైనా తిమ్మాపూర్ మండలంకు చెందిన రొండ్ల వినోద, దిగుళ్ల రాజయ్య లకు ఎస్ ఐ శ్రీ కాంత్ గౌడ్ శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎవరైనా మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే సీ ఐ ఈ ఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఎస్ ఐ సూచించారు.



## మన్నెం పల్లి గ్రామ శాఖ అధ్యక్షులుగా సంపత్.

**తిమ్మాపూర్,ప్రభాత వార్త :**

మండలంలోని మన్నెంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జేజేల శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నాంపల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా చానకొండ సంపత్ మండల పార్టీ ఉపాధ్యక్షులుగా తూముల శ్రీనివాస్ నాయి, మన్నెం పల్లి గ్రామ శాఖ మైనార్టీసెల అధ్యక్షుడు ఎండి జాఫర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి కొమురయ్య నూతన కమిటీ ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, మండల నాయకులు పొట్ట శ్రీనివాస్ యాదవ్, బుర్ర కనకయ్య, గుంటి శ్రీనివాస్, కోహెడ సమ్మయ్య, గోదారి చరణ్ కుమార్ పాల్గొన్నారు



## పోలీస్ స్టేషన్ లో శమీ పూజ...

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక పోలీస్ స్టేషన్ లో గురువారం దసరా వేడుకలను పురస్కరించుకొని ఎస్ఐ ఆవుల తిరుపతి తన సిబ్బంది తో కలిసి దుర్గమాత తో పాటు ఆయుధ పూజ నిర్వహించారు.



## అనారోగ్యంతో పోలీసు జాగిలం డానీ మృతి: నివాళులర్పించిన సిపి గౌష్ ఆలం

**.కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన పోలీసు జాగిలం డానీ (10 సంవత్సరాలు) గురువారం అర్ధరాత్రి అనారోగ్యం కారణంగా మరణించింది. డానీ మృతి పట్ల కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, శుక్రవారం ఉదయం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డొబెర్మెన్ పిన్శ్చర్ జాతికి చెందిన డానీ 2015 బ్యాచ్కు చెందినది. ట్రాకర్ జాగిలంగా ప్రత్యేక శిక్షణ పొంది, గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా దొంగతనాలు, హత్యల వంటి అనేక కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో తన వంతు కృషి చేసింది. ఈ సందర్భంగా సిపి గౌష్ ఆలం డానీ సేవలను కొనియాడారు. డానీ మృతి పట్ల కమిషనర్ కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ఉన్నతాధికారులు , సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఏ ఆర్ కానిస్టేబుల్ టి. మురళి గత పదేళ్లుగా డానీకి హ్యాండ్లర్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానిమియా, డాగ్ హ్యాండ్లెర్లు మురళి, రాజు, శంకర్, మహేందర్, కపిల్, రాజిరెడ్డి, రాజు లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో ఘనంగా దసరా పండుగ వేడుకలు..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరు మండల కేంద్రంలో, పల్లె పల్లెల్లో దసరా పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణలో అత్యంత వైభవంగా గొప్పగా జరుపుకునే పండగ. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నవరాత్రి ఉత్సవాలు ముగింపు గా దసరా పండుగ ను ప్రజలు జరుపుకున్నారు. దసరా పండుగ సందర్భంగా



గ్రామాల్లోని ప్రధాన కూడలి వద్ద, దేవాలయాలలో (శమీ వృక్షం) జమ్మి చెట్టు పూజ చేస్తే ప్రజలకు మంచి జరుగుతూ భవిష్యత్తులో ప్రజలు విజయాలు సాధిస్తారని విజయదశమి నాడు జమ్మి పూజ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రజలు ఒకరిని మరొక్కరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా వేడుకల సందర్భంగా మానకొండూరు మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా సీఐ సంజీవ్ బందోబస్తును ఏర్పాటు చేశారు. మండలంలో దసరా పండుగ వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో అత్యంత భక్తిశ్రద్ధలతో విజయదశమి ప్రత్యేక జమ్మిపూజలు.. రావణసుర వదలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ గడ్డ.. పండుగలకు, పబ్బాలకు ప్రకృతి ప్రసాదించే సంస్కృతికి ప్రతిబింబమని, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల నుండి పుట్టినిల్లకు చేరుకుని, నాలుగు రోజుల పాటు ఒకరినొకరు కలుసుకుని, ఆప్యాయతలు, అనురాగాలు పంచుకుంటారని, పాత తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటారని, ఈ విజయదశమి (దసరా) పండుగ వేడుకలు అందరి కుటుంబాలలో వెలుగులు నింపాలని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు అన్నారు. గురువారం రాత్రి హుజురాబాద్, వీణవంక మండల కేంద్రాలలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సతీసమేతంగా హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్‌లు ఏర్పాటు చేసిన విజయదశమి ప్రత్యేక పూజల్లో కౌశిక్‌రెడ్డి ఆయన సతీమణి శాలినిరెడ్డి, కూతురు శ్రీనికతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇది ఇలా ఉండగా.. జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం, శ్రీ వెంకటేశ్వర ఆలయం, శ్రీ లక్ష్మిగణపతి శిరిడి సాయిబాబా ఆలయంలో ఇల్లందకుంట శ్రీ సీతరామచంద్రస్వామి ఆలయంలో ఆలయ కమిటీలు ఏర్పాటు చేసిన ప్రత్యేక జమ్మిపూజల్లో జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా మాజీ రైస్ మిల్లర్స్ అధ్యక్షులు బచ్చు భాస్కర్, కాటన్ మిల్లర్స్ అధ్యక్షులు దొనకొండ మల్లారెడ్డి, ప్రముఖ వ్యాపారులు బచ్చు వీరలింగం, ముక్క శివకుమార్, ముక్క నారయణలు ప్రత్యేక జమ్మి పూజలు నిర్వహించి, కుష్మాండాలను అమ్మవారికి బలిగా ఇచ్చారు. అనంతరం రావణసురుని నిలువెత్తు విగ్రహానికి రాముని బాణం ఎక్కుపెట్టి ఒక్క ఏటుతో బస్మిపటలం చేసారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి స్వగ్రామం వీణవంక మండల కేంద్రం, హుజురాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శమి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా తెలంగాణ ప్రాంతంలో పండుగలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటారని అనాదిగా వస్తున్న ఆచారమని, చెడును ఎదురించి, బస్మిపటలం చేయడానికి ఈ విజయదశమి పర్వదినం ఒక పవిత్రమైన వేడుక అని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. అనాడు పాండువులు అజ్ఞాత అరణ్యవాసాలకు వెళ్లిపోయేముందు వారి వద్ద ఉన్న ఆయుధాలను జమ్మి చెట్టుపై భద్రపర్చి వనవాసం అయిపోయిన అనంతరం తిరిగివచ్చి, ఆయుధాలను తీసి శుభ్రపర్చి దుష్టులను సంహరించడానికి చేసిన విజయపొరాటం ఈ విజయదశమి వేడుకలని కౌశిక్‌రెడ్డి కొనియాడారు. అంతకుముందు నాయకులు ఏర్పాటు చేసిన శమి పూజల్లో పాల్గొని, ఆశేశంగా తరలివచ్చిన పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి సీనియర్ నాయకులతో పాటు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# హుజూరాబాద్ వార్త

# అంగరంగా వైభవంగా పురవీధుల గుండా దుర్గామాత ఊరేగింపు

**-- భరతనాట్యం చేసిన కళాకారులకు శాలువాతో సత్కారం**

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో చిన్నారులు చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ... అమ్మవారి మండపంలో



భరతనాట్యం చేసిన యువతులకు దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆలయ కమిటి సభ్యులు నాట్య కళాకారులు నందికొండ అధిత రెడ్డి, కొమ్మిడి శాన్విక రెడ్డి లను శాలువాతో సత్కరించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో చీరలను, కలశం వేలం పాట నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే దుర్గామాత ను నవరాత్రి ఉత్సవాల భాగంగా చివరి రోజునా పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. దాతలు గుడిపాటి రాంరెడ్డి, వీరారెడ్డి, ముక్క శివ కుమార్, పలువురు ఉత్సవాలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జమాతే హైలథిస్ నూతన కార్యవర్గం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని జమాతే హైలథిస్ నూతన కార్యవర్గం



శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షులుగా ఎండి. చాంద్ పాషా, కార్యదర్శిగా అక్బర్ పాషా, ఉపాధ్యక్షులుగా ఎండి. జాఫర్, ఎండి. హైమద్, సహాయ కార్యదర్శిలుగా యూసఫ్, ఇస్మాయిల్, కోశాధికారిగా రాజ్ మహమ్మద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఘనంగా మహత్మ గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

జాతిపిత మహాత్మా గాంధీ, ఉక్కు మనిషి లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో గల వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ మహనీయులు దేశానికి దేశ స్వాతంత్రం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. వారి ఆశయాల సాధన కోసం నేటి యువతరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, నాయకులు సారయ్య, శశిధర్, ప్రభాకర్, తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దుర్గామాత ఊరేగింపు... నిమజ్జనం...

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ బస్టాండ్ కూడలి వద్ద, శివాలయం వద్ద శ్రీ రాజరాజేశ్వరి యువజన సంఘం వారి ఆధ్వర్యాలలో ప్రతిష్టాపన చేసిన దుర్గామాతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా



గురువారం దుర్గామాత మండలాల వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గాదేవి వద్దగల లడ్డు వేలంపాట నిర్వహించారు. అదే విధంగా దుర్గామాతల పట్టు వస్త్రములను లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి పట్టు వస్త్రములు అందజేశారు. లబ్ధి పొందినవారు దుర్గమాత ఆశీస్సులు వారికి ఎల్లవేళలా కలిగి ఉండాలని కోరుతూ వారికి లడ్డు, పట్టు వస్త్రములు అప్పగించారు. విగ్రహములను గ్రామంలో శోభయాత్రను పలు వీధుల గుండా నిర్వహించి డీజే పాటలతో అధిక సంఖ్యలో భక్తులు, యువతి, యువకులు పాల్గొని నృత్యాలతో, చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగా వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అందరూ చల్లగా ఉండాలని దేవి ఆశీస్సులు కోరారు. అనంతరం చెరువు కట్ట వద్ద అమ్మవారికి అభిషేకం చేసి హారతులిచ్చి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వరి యువజన సంఘం సభ్యులు, భక్తులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామంలో దసరా వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరుగగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో హాజరై స్వగ్రామమైన వీణవంకలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తన తండ్రి పాడి సాయినాథ్ రెడ్డి తో పాటు గ్రామస్థులంతా కలిసి గ్రామ శివారులో గల జమ్మిచెట్టు వద్ద వేద పండితుడు జగదీశ్వర శర్మ వేద మంత్రోచరణుల మధ్య పూజ నిర్వహించగా ఆశీర్వాదం పొందారు. అనంతరం తన స్వగృహం వద్ద గల చావడిలో ఎమ్మెల్యే తండ్రి పాడి సాయినాథ్ రెడ్డి ప్రతి ఏటా అన్ని తానై షమీ పూజ నిర్వహించగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కంకణాలు స్వీకరించారు. అక్కడి నుండి స్థానిక హైస్కూల్ లో ఏర్పాటు చేసిన రావణసుర వధను ఎమ్మెల్యే హాజరై రావణున్ని బాణం తో ఎక్కుపెట్టి పేల్చారు.



# గూడూరు లో ఘనంగా దసరా వేడుకలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ప్రజల మధ్య ఐక్యత, సామరస్యతను చాటుతూ దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని కుల సంఘాల పెద్ద మనుషుల ఆధ్వర్యంలో భూ లక్ష్మి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయుధ పూజ చేశారు. అనంతరం గ్రామ కొట్టాల వద్ద ఏర్పాటు చేసిన జమ్మి కొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరూ జమ్మిని పంచుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తర్వాత ఊరేగింపుగా దప్పుచప్పుళ్ళ మధ్య శివాలయం వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల సంఘాల పెద్ద మనుషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ దసరా పండుగ వేడుకలు చెడు పై మంచి సాధించిన విజయాన్ని బలపరిచి సమాజం, ఐక్యత భావాన్ని పెంపొందించాయి.



# మహాత్ముని కలలకు తూట్లు పొడుస్తున్న నేటి పాలకులు

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గ్రామ స్వరాజ్యం రావాలన్న గాంధీ మహాత్ముని కలలకు నేటి పాలకులు తూట్లు పొడుస్తున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం గోదావరిఖని చౌరస్తాలోని గాంధీ మహాత్ముని విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీ మహాత్ముడు గ్రామ స్వరాజ్యం కావాలని కోరుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో నేడు గ్రామాల్లోని రైతులు యూరియా కోసం అల్లాడుతున్నారని అన్నారు. నేటి పాలకుల తీరుతో గాంధీ మహాత్ముని ఆత్మ ఘోషిస్తుందని అన్నారు. గాంధీ మహాత్ముని అహింసా మార్గం ద్వారా కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, కెసిఆర్ పాలనలో రాష్ట్రం బంగారు తెలంగాణ వైపు అడుగులు వేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, మారుతి, అచ్చే వేణు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజు, సట్టు శ్రీనివాస్, కోడి రామకృష్ణ, ఇరుగురాళ్ల శ్రావన్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుర్రం పద్మ, యాసర్ల తిమోతి తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## కష్టపడి చదివితే విజయం తథ్యం

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



కష్టపడి చదువితే విజయం వరిస్తుందని గ్రూప్ వన్ లో డీఎస్పీ ఉద్యోగం సాధించిన లతీఫా ఆశ అన్నారు. విజయదశమి నాడు మార్కండేయ కాలనీలోని బస్తీ వాసులు గ్రూప్ వన్ లో డిఎస్పీగా ఉద్యోగం సాధించిన లతీఫా ఆశాను శాలువాతో పూల ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆశా మాట్లాడుతూ నేటి యువత కష్టపడి చదివితే విజయం సాధించవచ్చు అని తమ లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యం కోసం విజయం సాధించే వరకు పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ కాలనీ బస్తీ వాసులు చెరుకుపల్లి రాజిరెడ్డి గీతారెడ్డి, బండారి నరేందర్ మాధవి, బొల్లవేణి మల్లయ్య కేతమ్మ, ఆడెపు రవి సంధ్య, వడ్లూరి శశి కుమార్ సరిత, ఆకుల సంజీవ్ మానస, రాములు మాధవి, రవి షబానా, జెట్టి రాము లక్ష్మి, కోటగిరి శ్రీకాంత్ సరిత, సదయ్యా రజిత, గోపి స్వప్న, రాంబాబు అన్నపూర్ణ, కోటేశ్వర్, వైద్య శ్రీనివాస్, సుధాకర్, మార్కండేయ కాలనీ యువకులు బండారి రేవంత్, జెట్టి శ్రీ వర్షిత్, కోటగిరి శ్రీమాన్, సాయి ప్రణవ్, బండారి నర్మద, తదితరులు పాల్గొన్నారు, అనంతరం గోవర్ధన్ పూజారి విజయ దశమి సందర్భంగా జమ్మి పూజ చేశారు.

## ఓసీపీ 3లో జరిగిన ప్రమాదానికి సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**





సింగరేణి ఆర్జీ 2 ఓసిపి 3లో గురువారం సెకండ్ షిఫ్ట్ లో జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత యజమాన్యం వహించాలని సిఐటియు బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఎం జె ల లక్ష్మీనారాయణకు హైదరాబాద్ ఓమెగా ఆసుపత్రిలో తలకు ఆపరేషన్ జరిగిందని, అబ్జర్వేషన్ లో ఉన్నారని, ప్రమాదానికి గల కారణాలను తెలిపారు. ఫైర్ కోల్ ఉండడం వల్ల దాని నుండి వచ్చిన దట్టమైన పొగ షవల్ పడిన, ప్రగతి షావెల్ వైపు వస్తుండడం, పని ప్రదేశం ఇరుకుగా ఉండడంతో సుమారు సాయంత్రం 7:00 గంటలకు పని ప్రదేశం సరిగ్గా కనిపించక పోవడం వలన, డోజర్లు అందుబాటులో లేక ఫేసు లెవెల్ చేయకపోవడంతో, పని ప్రదేశంలో బ్లెటింగ్ పూర్తిగా లేకపోవడం వల్ల కోల్‌ను చాలా డీప్ నుండి తీసి లోడ్ చేస్తున్న క్రమంలో మిషన్ ట్రాక్ మూమెంట్ ఆటోమేటిగ్గా మూవ్ అవ్వడం వలన ఈ ప్రమాదం జరిగిందని వివరించారు. ఈ సమయంలో కొంతమంది అధికారులు అతి ఉత్సాహం చూపిస్తూ, నోటికి వచ్చినట్టు గాయపడిన కార్మికుడిపై ఆరోపణలు చేయడం సరికాదని, గాయపడ్డ కార్మికుడు నవరాత్రుల్లో భాగంగా దుర్గాదేవికి భక్తిశ్రద్ధలతో ఒకపొద్దులు నిర్వహించే సమయంలో జరిగిన ఘటనను మద్యం తాగి నడవడం వల్ల జరిగిందని ప్రచారం చేయడం, కార్మికులను చులకన చేసి హేళనగా మాట్లాడడాన్ని తీవ్రంగా తప్పు బట్టారు. భవిష్యత్తులో అధికారులు కార్మికులపై వారి తప్పుడు ఆలోచన స్వభావాన్ని మార్చుకోకపోతే కార్మిక సంఘాలను కార్మికులందరికీ ఐక్యం చేసి తీవ్ర ఉద్యమాలకు తెరలేపాల్సి వస్తుందని, భవిష్యత్తులో ఇటువంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని హెచ్చరించారు.

## మిత్రుని కుమారుడి భవిష్యత్తుకు అండగా నిలిచిన చిన్న నాటి స్నేహితులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మండలంలోని రాంపల్లి గ్రామానికి చెందిన కనపర్తి సాగర్ రావు (37) అనారోగ్య కారణాల వల్ల వారం రోజుల క్రితం మరణించాడు. గత ఏడు నెలల క్రితం సాగర్ రావు భార్య కూడా ఆత్మహత్య చేసుకొని చనిపోయింది. దీంతో వారి కుమారుడు శ్రీహన్ (3) అనాధ అయ్యాడు. మిత్రుని కుమారుడి భవిష్యత్తుకు అండగా ట్రినిటీ ఎస్ఎస్‌సి 2004 బ్యాచ్‌కి చెందిన సాగర్ రావు చిన్ననాటి స్కూల్ మిత్రులు స్పందించి 1,22,500 రూపాయలు కుమారుడి పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసి బాండ్ పేపర్‌ని సాగర్ రావు తల్లిదండ్రులకు శుక్రవారం అందించారు. అలాగే మిత్రుడు రమణా రెడ్డి బాబు చదువుకు అయ్యే ఖర్చులు చూసుకోడానికి ముందుకు వచ్చాడు. ఈ కార్యక్రమంలో మిత్రులు జిన్నా రమణారెడ్డి, బండి అనిల్, సయ్యద్ అబ్బు నసీబ్, అజయ్, జహీర్, తూముల మహేష్, శ్రీకాంత్, అభ్యుదేవ్, హరికిరణ్, సుకుమార్, రమేష్, సజ్జు, సంపత్, సుజిత్, తాజ్ తదితరులున్నారు.

## రేపు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో మెడికల్ క్యాంప్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఓమెగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులచే రేపు మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఆర్జీ 1 యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. హైదరాబాద్ నుంచి న్యూరాలజీ, కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ విభాగాలకి సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకోవాలనుకునే వారు ఈ నెల 4 సాయంత్రం లోపు రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంప్‌ను సింగరేణి అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, మాజీ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 6న అన్ని వ్యాధులకు ఉచిత ఆపరేషన్‌లు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 6న కరీంనగర్‌లోని ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో అన్ని రకాల ఆపరేషన్లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్యాన్సర్, థైరాయిడ్, గుండె, మెదడు, లివర్, కిడ్నీ, కళ్ళు, ముక్కు, చెవి, నరాలకు సంబంధించిన, రొమ్ము గడ్డలు, మీము గడ్డలు, హెర్నియా, సెల్యులైటిస్, హైడ్రోసీల్, పిత్తాశయం, ఫిస్టులా, పైల్స్, ఫిషర్, కొవ్వు గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన మొత్తం శరీరంలోని అన్ని అవయవాలకు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడుతాయని వివరించారు. అదేవిధంగా ఉచిత భోజన వసతులు కల్పిస్తామన్నారు. 3 ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్‌లు, 3 కలర్ ఫొటోలు, రేషన్ కార్డ్ తీసుకొని రావాలని, వ్యాధి తీవ్రతను బట్టి రెండు మూడు రోజులు ఆసుపత్రిలో ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9652664118లో సంప్రదించాలన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



పాలకుర్తి మండలం రామారావుపల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుప్పాల రమేష్ పటేల్ నాన్నమ్మ పుప్పాల రాంబాయి అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పుప్పాల రమేష్ పటేల్‌ను, ఆయన కటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు.

## ఉత్తమ ర్యాంకు సాధించడమే ధ్యేయం

**రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ**

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



రామగుండం నగరానికి స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 లో ఉత్తమ ర్యాంకు సాధించడమే ధ్యేయమని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. గత పదిహేను రోజులుగా నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం ముగింపు పురస్కరించుకొని ఉత్తమ సేవలందించిన పారిశుద్ధ్య సిబ్బందికి నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువా కప్పి సత్కరించడంతో పాటు మెమెంటో ప్రదానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో మెరుగైన మార్కులు సాధించడానికి అవసరమైన అన్ని అంశాలపై దృష్టి సారించాలని అన్నారు . ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని అన్నారు. సత్కార్హర అందుకున్న వారిలో డ్రైయిన్ క్లీనర్లు అవినాష్, రాజు, వెంకటేష్, రమేష్, సారయ్య , విశ్వనాథ్, నాయక్ , మల్లేష్ ,సదయ్య, కొమురయ్య,, లింగమూర్తి , పోచం, కంపోస్ట్ యార్డ్ ఆపరేటర్ ప్రకాష్, జవాన్లు తిరుపతి, సారయ్య, దయానంద్ , వెహికిల్స్ ఇంచార్జ్ నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్, నాగ భూషణం, పి ఆర్ ఓ కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమీషనర్ మారుతి ప్రసాద్ , డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త




# ఘనంగా రావణ దహనం

**హిందువుల ఐక్యతను చాటి చెప్పేందుకే రాంలీల**

**సిద్దార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి**

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండిలో మండల కేంద్రంలోని రాంలీల మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన రాంలీల ఉత్సవంలో చిన్నారుల నృత్య బృందాల చే కరాటే ప్రదర్శనలతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి రామబాణాన్ని సంధించి రావణ దహనం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమాన్, మిరాయి సినిమాల మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి ముఖ్య వక్తగా హాజరైన జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వద్దూరి ఆంజనేయ రాజు మాట్లాడుతూ మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అ న్నారు. రాంలీల లాంటి కార్యక్రమాలు హిందు సంస్కృతి, ధర్మాన్ని కాపాడుతూ హిందువుల్లో చైతన్యాన్ని పెంపొందించడానికి తోడ్పడతాయని, ప్రతి హిందువు తన వంతుగా హిందూ ధర్మ రక్షణ కై పాటుపడాలని అన్నారు. అనంతరం రాంలీల మైదానం అంతా మిరుమిట్లు గొలిపే బాణసంచ పేలుళ్ల మధ్య రావణ దహన కార్యక్రమం ఘనంగా జరిగింది.





ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థాప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, రాంలీల కన్వీనర్ కటుకం మహేష్, కోకన్వీనర్ మోలుమురి రమేష్, మాజీ కౌన్సిలర్ లు ఇప్పనపెల్లి విజయలక్ష్మి, చేపూరి హేమ, కొత్తూరి స్వతంత్ర భారతిఉత్సవ సమితి సభ్యులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే లింగన్న, మహేష్, సంగ నరేష్, గుండేటి శివ శంకర్, వెంకటరమణ, నిజాంపురం చందు, అనుమండ్ల సత్యం, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, అనుకారి సాయిక్రిష్ణ, మహమ్మద్ఆసీఫ్, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, కోటగిరి ప్రశాంత్, బత్తిని మురళి, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్థవెల్లి శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో జంబి పూజా మహోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని సాయిబాబా ఆలయంలో ఆలయ ట్రస్టు కమిటి ఆధ్వర్యంలో జంబిపూజా కార్యక్రమ ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పల్లకీసేవా నిర్వహించారు. ఆలయట్రస్టు చైర్మేన్ హన్మంతరెడ్డి, ట్రస్టు సభ్యులు ఇప్పనపెల్లి సాంబయ్య, విజయలక్ష్మి, దండె లింగన్న లావణ్య, దూస రాము లావణ్య, దండె జమున, పిట్టల లచ్చన్న,పద్మావతి గుర్రం చంద్రారెడ్డి,తిక్క శివశంకర్, దూస లక్ష్మీనర్సయ్య,శారద బ్రాహ్మణపెల్లి నాగరాజు,పిట్టల, రఘు,పూదరి లస్మయ్య, రాములు,నారాయణ, మంచికట్ల విఠల్,దండె కొమ్మర్య,కొక్కుల మునిందర్,బత్తుల రవి, దండె రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీగా పోటీచేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి మండలంలోని పలు ఎంపీటీసీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచే అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోని పలు గ్రామాల ఎంపీటీసీల రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించిందని రిజర్వేషన్ల ప్రకారం ఎవరైతే పోటీ చేయదలచుకున్నారు ఆ అభ్యర్థులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకుదరఖాస్తు చేసుకోవాలని కోరారు ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావల్లి ఐలయ్య బీసీ జనరల్ స్థానం నుండి ఎంపీటీసీ బరిలో ఉంటున్నట్లు మొదటి దరఖాస్తును కాంగ్రెస్ పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజాలపురం చందుకు అందజేశారు ఇదిలా ఉండగా అదే స్థానం నుండి పెద్ది భూమయ్య దరఖాస్తు చేసుకోగా మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని ఎస్సి జనరల్ ఎంపీటీసీ స్థానానికి పార్టీ నాయకులు తోడేటి విద్యాసాగర్ దరఖాస్తును సమర్పించారు దరఖాస్తులు ఈనెల 3 నుండి 5 వరకు సమర్పించాలని కోరారు సమర్పించిన దరఖాస్తులపై కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తృతీయ జాబితాను విడుదల చేసి ప్రకటిస్తారని తెలిపారు ఈ అవకాశాన్ని పార్టీ నాయకులు వినియోగించుకోవాలని కోరారు

## భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలి

**నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ రక్షణ కోసం ఉద్యమించాలని కేవిపిఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు నిచ్చారు. కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) 27వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం బోదులబండ, నేలకొండపల్లి గ్రామాలలో ఆసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు పొట్టపింజర స్టాలిన్, రాజేష్, మధు, మల్లేశ్వరరావు, ఆంజనేయులు, యేసు, నారాయణ, నాగులు, సురేష్, పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస కళ్యాణం మహోత్సవం

**మల్యాల, ప్రభాతవార్త:**



మల్యాల మండలంలోని లంబాడి పల్లిలో గల శ్రీ పద్మావతి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం శ్రావణ నక్షత్రం మహోత్సవం సందర్భంగా శ్రీ స్వామివారికి మహాభిషేకం నిర్వహించారు, ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం మహోత్సవాన్ని ఆలయ ప్రాంగణంలో వేదమంత్రాలు మంగళ వాయిద్యాల మధ్య ఘనంగా జరిపారు, అంతే కాకుండా ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు కూడా నవరాత్రి రోజుల్లో అమ్మవారికి అభిషేకం ఓ డి బియ్యం సాయంత్రం పల్లకి సేవా భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో ఈ కార్యక్రమంలో వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు, కార్యక్రమంలో అర్చకులు వికాస్ శుక్ల విజయ్ సముద్రాల, ఆలయ వ్యవస్థాపకులు మరోతీ సత్తయ్య పాల్గొన్నారు.

## సామాజిక సేవయే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తుడి లచ్చన్న

**గంగాధర,ప్రభాత వార్త:**

గంగాధర మండలం మల్లాపూర్ గ్రామం లో సుకన్య సమృద్ధి యోజన,ఆడపిల్ల బంగారు తల్లి పథకన్ని 2023న్న నుండి పుట్టిన ప్రతి ఆడబిడ్డ కి సామాజిక వేత్త తుడి లచ్చన్న తన సొంత డబ్బులు తో పోస్ట్ ఆఫీస్ లో ఖాతా తెరిచి ఆడపిల్ల ల పేరు మీద 5016 రూపాయలు జామ చేసి వారి తల్లిదండ్రులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తుడి లచ్చన్న మాట్లాడుతూ....ఆడపిల్ల అంటే అదిపరశక్తిఅని ఆడపిల్ల పుడితే భారంగా భావిస్తున్నారాని ఆలా భావించకుండా వారిని అదృష్టలక్ష్మి గ భావించాలని తెలిపారు.ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందున్నారని వారిని ప్రొత్స హించాలనిఅన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ ఆకుల శంకరయ్య,మాజీ ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, అంజాగౌడ్, తుడి తిరుపతి, ఆది పెలి తిరుపతిరావు,కోలా అజయ్,పిట్టల మనోహర్ . టీ ల్ యువ సేవ సభ్యులు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు

**అలరించిన పల్లకి సేవ**

**జంబి వేడుకల్లో పాల్గొన్న భక్తులు**

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో విజయదశమి సందర్భంగా పలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్లు నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం దుర్గాదేవికి పూజలు చేసి సాయంత్రం అమ్మవారు లను పల్లకి సేవ నిర్వహించ విశేష భక్తులు పాల్గొని అమ్మవారి ఆటపాటలతో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పల్లకి సేవను నిర్వహించారు అనంతరం వేడుకల్లో జంబి మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించగా అశేష భక్తులు హాజరై జంబిని స్వీకరించారు అనంతరం ఆలయ అర్చకులు వచ్చిన భక్తులకు అమ్మవారి అక్షింతలు పసుపు శ్రీ చక్ర డాలర్ కుంకుమ గాజులు పూజ వస్తువులను భక్తులకు అందజేశారు సుమారు 500 మందికి పైగా భక్తులు హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయినారు ఈ కార్యక్రమంలో గుర్రం ఆనంద్ రెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు

## ఘనంగా దసరా పండుగ వేడుకలు

**జనగామ టౌన్, అక్టోబరు 3 ప్రభాతవార్త :**

జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో గ్రామ ప్రజలు దసరా పండుగ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జమ్మిచెట్టువద్దకు వెళ్లి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, గ్రామపెద్దలు, వివిధ కులసంఘాల నాయకులు, యూత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఘనంగా దసరా వేడుకలు

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో దసరావేడుకలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈవేడుకల్లో భాగంగా బండపల్లి లో వెంకటేశ్వర స్వామి, చందుర్తిలో శ్రీసీతారామ చంద్రస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిం చారు. గ్రామాల్లో జమ్మి చెట్టు వద్దపూజలు నిర్వహించారు. అన్ని గ్రామాల్లో కుల, మతవిభేదాలు లేకుండా ఉత్సవాలను జరుపు కున్నారు.గ్రామాల్లో ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరగకుండా పోలీసులు పేట్రోలింగ్ నిర్వహించారు.ఆనంతరం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లోరావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు దసరావేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

ప్రభాతవార్త కోనరావుపేట:



కొనరావుపేట మండలంలోని మల్కాపేట కొనరావుపేట కనగర్తి నిమ్మ పెల్లి గ్రామాలలో దుర్గ భవాని ఉత్సవాలు ఘనంగా నిర్వహించి భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని గ్రామల లో భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కోలాటాలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు తొమ్మిది రోజులపాటు నవదుర్గ అవతారలలో అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అదుపు తప్పి కారు బోల్తా

### యువకుడికి తీవ్ర గాయాలు

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామ శివారులో గురువారంఅర్ధరాత్రి కారు బోల్తా పడిన ఘటన చోటు చేసుకుంది. వివ రాల్లోకి వెళ్లితే ...కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామానికి చెందిలక్కం సందీప్ అనే వ్యక్తి వేములవాడ నుంచి వట్టిమ ల్ల గ్రామానికి వెళ్లుతుండగా మార్గమధ్యలో గల బండపల్లిగ్రామ శివారులో మూలమలుపు వద్ద కారు అదుపు తప్పిరోడ్డు కిందికి దూసుకెళ్లి బోల్తా పడింది.ఈ సంఘటనలోడ్రైవర్ సందీప్ కు తీవ్ర గాయాలైయ్యాయి. ఆటుగావెళ్లుతున్న బండపల్లికి యువకులు 108 అంబులెన్స్ లో సందీప్ నువేములవాడ ఏరియా అసుపత్రికి తరలించారు. రహదారికి సైడ్ బర్ము లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. కాగాగాయపడ్డ సందీప్ కోలుకుంటున్నట్లు వట్టిమగ్రామస్తులు తెలిపారు.

## నేటి తరంకోసం గాంధీమార్గం అనుసరణీయం

ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 3 ప్రభాతవార్త :

"నేటి తరంకోసం గాంధీ మార్గం అనుసరణీయం" అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అన్నారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనంలో "జాతిపిత మహాత్మా గాంధీ" జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, గాంధీ చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. "శాంతికాముక దేశం భారత్ దేశం" అని అన్నారు. గాంధీ సిద్ధాంతాలు ఈనాడు ప్రపంచానికి అవసరమని చెప్పారు. హింస ద్వారా ఏది సాధించలేమన్నారు. అహింస మాత్రమే సర్వదా శ్రేయస్కరం" అన్నారు. అదే విధంగా భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా కూడా ఆయన చిత్రపటానికి పుష్పమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, అభివృద్ధి అధికారి ఆచార్య వాసుదేవ రెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ పి. శ్రీనివాస్, వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్. పి. రాజ్ కుమార్, గణిత శాస్త్ర విభాగ పార్శ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య పి. మల్లారెడ్డి, ఆచార్య బి. వెంకట్రాం రెడ్డి, సహాయ రిజిస్ట్రార్ డాక్టర్ కోల శంకర్ పాల్గొనగా, ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీ రాజు వల్లాల సమన్వయకులుగా వ్యవహరించారు.

## ఘనంగా దుర్గామాతల శోభయాత్ర

### ఆకట్టుకున్న మహిళల కోలాటాలు

చందుర్తి సెప్టెంబర్ 3 ప్రభాతవార్త



చందుర్తి మండలం లో శ్రీ దుర్గా భవాని శోభయాత్ర శుక్రవారం వై భవంగా జరిగింది, దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా నవరాత్రులు పూజలు అందుకున్న దుర్గామాత నిమ జ్జన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. చందుర్తి మండలం లో బండపల్లి,ఎన్గల్, లింగంపేట, మ ల్యాల, చందుర్తి, జోగాపూర్, సను గుల, నర్సింగాపూర్ తదితర గ్రామాల్లో కొలువుదీరిన దుర్గ మాతల నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డీజే చప్పుళ్ల, మహిళల కోలాటాలతో శోభయాత్ర కార్యక్రమం వైభవంగా జరిగింది. దుర్గామాతల నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గ్రామాల్లో బందోబస్తు నిర్వహించారు.

## చందుర్తి కాంగ్రెస్ జెడ్పిటిసికి పెరుగుతున్న పోటీ

### టికెట్ కోసం 15 మంది దరఖాస్తు

చందుర్తి-ప్రభాతవార్త:



చందుర్తి కాంగ్రెస్ జడ్పిటిసి స్థానానికి రోజు రోజుకి పోటీ పెరుగు తుంది.చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక మార్కండేయ స్వామి దేవస్థాన ఆవరణలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలు కల తిరుపతి హాజరయ్యారు. జెడ్పిటిసి స్థానానికి పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను అధిష్టానానికి అందజేశారు. చందుర్తి జడ్పిటిసి స్థానం జనరల్ కావడంతో తాజా మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ తో పాటు 15 మంది దరఖాస్తు చేసుకున్నారు. నాయకులు ముస్కు ముకుంద రెడ్డి,అంచ రాంరెడ్డి, పిట్టల భూమేష్, పిట్టల జ్యోతి, ముస్కు మల్లారెడ్డి, ఫోన్ చెట్టి వెంకటేష్, గొట్టె ప్రభాకర్,న్యాత నవీన్, గన్నంటి ప్రభాకర్, ఇందూరి మధు, మ్యాకల పర్శరాములు, రామ్ రెడ్డి నరేష్,సంటి ఏనుదాసు, భీమ్ రాజు కనకరాజు తదితరులు జెడ్పిటిసి టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థుల జాబితాను అధిష్టానానికి అందజేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తెలిపారు.

## బండపల్లిలో వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త:





చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరిం చుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను గురువారం ఘనంగా నిర్వహించారు, వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఆలయం నుండి గ్రామ పొలిమేరుల జమ్మి చెట్టు వరకు ఊరేగించారు, ఆలయ ప్రధాన అర్చకులు కొడమగుల్ల శ్రీకాంత్ చార్యుల ఆధ్వర్యంలో పల్లకి సేవను నిర్వహించారు, చందుర్తి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి, మల్యాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను నిర్వహించారు, ఈ సందర్భంగా భక్తులు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

## తెలంగాణ బీసీ ఫెడరేషన్ కార్యవర్గ సభ్యులుగా వెంకటేశం

చందుర్తి అక్టోబర్ 3 ప్రభాతవార్త :



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన ముద్రకోల వెంకటేశం తెలంగాణ బీసీ ఫెడరేషన్ కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. బీసీ ఫెడరేషన్ కులాల రాష్ట్ర అధ్యక్షులు బెల్లం దుర్గారావు, కోశాధికారి పసుపులేటి కరుణాకర్‌లు ముద్రకోల వెంకటే శం ను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వెంకటేశంకు బీసీ కులాలు. అనగారిన కులాలు కృతజ్ఞతలు తెలిపారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్కపు రాజిరెడ్డి తల్లి పుట్కపు గంగవ్వ మృతి చెందగా శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వారి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం రుద్రంగి గ్రామానికి చెందిన ఎర్రం ఆశన్న ఐదు రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ చిలకల తిరుపతి, నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగా నరసయ్య, కొమర శంకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, గండి నారాయణ, సామ మోహన్ రెడ్డి ,మాడిశెట్టి అభిలాష్, ఆకుల గగన్, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధపూజ

రఘునాథపల్లి, అక్టోబరు 3 ప్రభాతవార్త :

విజయదశమి పండుగను పురస్కరించుకొని శుక్రవారం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్ ఆధ్వర్య ంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ రూరల్ సిఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దుర్గామాత అమ్మవారి పూజతో పాటు, ఆయుధ పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బందికి శమీపత్రాలను అందజేసి విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐ కట్టమల్లు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అలాయ్.. బలాయ్‌ని విజయవంతం చేయండి

సామాజిక ఐక్య వేదిక కన్వీనర్ క్యాతం వెంకటరమణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఈ నెల 5న సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న అలాయ్.. బలాయ్.. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేదిక కన్వీనర్ క్యాతం వెంకట రమణ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 13 సంవత్సరాలుగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వివిధ సామాజిక వర్గాలను ఒకే తాటిపైకి తీసుకురావడం ప్రధాన ఉద్దేశ్యమని, వైశ్యామ్యాలు మరచి ఆత్మీయ సోదర భావంతో అందరం ఒకటే అనే భావనను ప్రతి హృతిలో పెంపొందించుటకు ఈ అలాయ్... బలాయ్ దోహదపడుతుందని అన్నారు. అలాయ్.. బలాయ్ ఆహ్వాన సమితి అధ్యక్షులు బండారి రాజమల్లు మాట్లాడుతూ 50 కుల సంఘాల ప్రతినిధులు దాదాపు 500 మంది ఆదివారం జరిగే అలాయ్.. బలాయ్ కార్యక్రమానికి హాజరుకానున్నట్లుగా తెలిపారు. అధిక సంఖ్యలో సామాజిక వర్గాల ప్రతినిధులు హాజరుకావాలని



కోరారు. ముఖ్య అతిథులుగా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ కోలేటి దామోదర్, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సబ్బు మల్లయ్య, రాంటెంకి శ్రీనివాస్, రెడ్డి భాస్కర్, దుబాసి బొందయ్య, నంది నగేష్, బూర్ల దామోదర్, ఆర్ఎస్ మూర్తి, మాటేటి సతీష్, బొద్దుల వేణు తదితరులున్నారు.

# ఖనిలో ఘనంగా గాంధీజీకి నివాళి

వ్యాళ్ళ హరీష్

గోదావరిఖని, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జయంతి, దసరా పండుగ సందర్భంగా గురువారం రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ అహింస మార్గంలో భారత దేశ స్వాతంత్రం సాధనకు కృషి చేశారని, గాంధీ బాటలో శాంతియుతంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానుభావుడిగా కెసిఆర్ నిలిచిపోతాడని అన్నారు. స్వరాష్ట్ర తెలంగాణను పదేళ్లపాటు పాలించి రైతులు ప్రజలు సబండవర్గాలకు కెసిఆర్ తెలంగాణ ఖిబాపుఖిలా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ మాయమాటలతో అమలు చేయలేని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను అరిగోశ పెడుతున్నారని బంగారు తెలంగాణకు మళ్ళీ కెసిఆర్ బాపు రావాలని ప్రజలు



ఎదురుచూస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు గ్రామ రైతులు, ప్రజలు సిద్ధమయ్యారని హరీష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి జాహిద్ పాషా, అనుముల కళావతి, పర్స స్వాతి, కడమండ శ్రీహరి, వంశీకృష్ణ , పోయిల రవి, కొండ సురేష్ , అల్లి గణేష్, గొర్రె నర్సింగరావు, శంకరయ్య, కరాటే రాములు, ఉదయ్, శ్రీనివాసరావు, ఎండి మోయిన్, బొట్లపోచం తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టీపీసీలో గాంధీ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం ఎన్టీపీసీలో మహత్మ గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లోని మహత్మ గాంధీ స్టేడియం వద్ద జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎన్టీపీసీ రామగుండం ఈడి చందన్ కుమార్ సమంతా హాజరై మహత్మ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసా, నిస్వార్థ సేవకు నిలువెత్తు నిదర్శనం మహత్మ గాంధీ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహత్మ గాంధీ ఎంతో కృషి చేశారని స్వతంత్ర పోరాటంలో ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించిన శ్రీరామ్‌కు సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని గంగానగర్‌కు చెందిన కుదుతాల శ్రీరామ్ గ్రూప్ 2 ఫలితాల్లో ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా ఆరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా శుక్రవారం ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు ఆదర్యందే సమ్మారావు, మండల అధ్యక్షుడు మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ద్యాగం చంద్రమోహన్, సంఘ సభ్యులు వీరన్న, రాజేశ్వర్ రావు, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కవిత ఆశ్రమంలో ఘనంగా దసరా వేడుకలు

నూతన వస్త్రాలు పంపిణీ చేసిన ప్రముఖులు

గోదావరిఖని,ప్రభాతవార్త:

రామగుండం తబితా ఆశ్రమంలో ఉన్న నిస్సహాయ పిల్లలతో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందని అధ్యక్షులు మద్దెల దినేష్ తెలిపారు. గురువారం దసరా పండగ సందర్భంగా రామగుండం లోని తబితా ఆశ్రమంలోని పిల్లలందరికీ సౌజన్య దినేష్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణి చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. పండుగ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజు, ఆర్.ఎం.ఓ అప్పారావు లు పాల్గొన్నారని, వారి చేతుల మీదుగా నూతన వస్త్రాలు పిల్లలకు పంపిణీ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఆశ్రమం లోని పిల్లలు నిస్సహాయులై , తల్లిదండ్రులు లేని వారు ఈ ఆశ్రమంలో సేదతీరుతూ వారికి పండుగల నేపథ్యం లో కుటుంబ సభ్యుల మధ్యలో ఉండాల్సిన పిల్లలు నిస్సహాయులై, వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయి, దేవాలయం లాంటి భద్రత కలిగిన తబితా ఆశ్రమంలో సేదతీరుతున్న పిల్లల మధ్య దసరా పండుగ వేడుకలు జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని వారు పేర్కొన్నారు. నేటి ఈ పిల్లలే రేపటి మేధావులని వారు కొనియాడారు. ఈ పారిశ్రామిక ప్రాంతంలోని ప్రజలు, కార్మికవర్గం, ఉన్నత వర్గాలు, వ్యాపారవర్గాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మరియు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు ఆశ్రమం లోని పిల్లలకు అండగా నిలవాలని, ఈ పిల్లల అభివృద్ధికై అన్ని రకాల సహాయ సహకారాలు మా వైపు నుంచి కూడా ఉంటాయని వారు పేర్కొన్నారు. అనంతరం పిల్లలకు అన్నదానం చేసి, పండ్లు, స్వీట్లు, కూల్ డ్రింక్స్ వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు మారుపల్లి నవీన్, అన్వర్, పానుగంటి రవి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ.గౌస్ తో పాటు ఆశ్రమ నిర్వాహకులు వీరేందర్ నాయక్, విమలలు పాల్గొన్నారు.






# భక్తులకు ఉచిత మంచినీరు పండ్లు పంపిణీ

మంథని ప్రభాతవార్త :



మంథని పట్టణంలో దసరా వేడుకల్లో పాల్గొన్న భక్తులకు దాహార్తిని తీర్చడానికి పిల్లి సత్తయ్య మంచినీటి పంపిణీ తో పాటు అరటి పండ్లు అందించారు . దసరా పండుగ గురువారం సాయంత్రం నుండి రాత్రి పది గంటల వరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో అరటి పండ్లు భక్తులకు అందించారు . ఉచిత మంచినీరు పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ ప్రారంభించారు. భక్తులకు మంచినీరు అరటి పండ్లు పంపిణీ చేసిన పిల్లి సత్తయ్య ను పట్టణ ప్రజలు అభినందించారు.

# ఘనంగా గంగాదేవి నవరాత్రి ఉత్సవాలు

మంథని రూరల్ ప్రభాతవార్త:



బెస్తపల్లి, శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గంగాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం మంథని మండలం బెస్తపల్లి గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 11 రోజులు అమ్మవారికి పట్టు వస్త్రాలతో నిత్యం పూజ దీప ధూప నైవేద్యంతో పూజారి సుధాకర్ వెలదీశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెస్తపల్లి, దుబ్బపల్లి, చందనాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతోనే మంథని అభివృద్ధి సుసాధ్యం

మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి

మంథని రూరల్ ప్రభాతవార్త:



తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతోనే మంథని అభివృద్ధి సాధ్యమని మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశిస్తే ప్రజా సేవలో ముందుంటాననిమంథని మండలం పుట్టపాక మాజీ సర్పంచ్ కొత్త రమాదేవి అన్నారు. అక్కేపల్లి ఎంపీటిసి మహిళా జనరల్ రిజర్వ్ కావడం తో ఈసారి ఎన్నికల్లో బరిలో నిలిచి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను సర్పంచిగా పని చేసిన అనుభవం ఉందని, మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో 2015 ఎన్నికల్లో జెడ్పిటీసీ అభ్యర్థిగా పోటీ చేసిన అనుభవం ఉందని తెలిపారు. అంతేగాకుండా గ్రామాభివృద్ధికి ఎంతోపాటుపడ్డానని తెలిపారు. తాను, తన కుటుంబం ఇప్పటికీ ప్రజా జీవితంలోనే ఉన్నామని అన్నారు. ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశిస్తే ఈసారి ఎంపిటీసీ గా పోటీచేసి గెలిచి ఎంపీపీ గా ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. తాను ప్రజా సేవలో ఉండి ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు.

# వివాస్పదమవుతున్న రాజరాంపల్లి మందోట భూమి వివాదం ?

### గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న ఏలేటి వంశీయులు ?

ఎండపల్లి ,ప్రభాతవార్త:



మండలంలోని రాజారాం పల్లి గ్రామ మందోట భూ వివాదంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత లు రగులుతూనే ఉన్నాయి ,తాజాగా రాజరాం పల్లి గ్రామపంచాయతీ వెనకాల గల భూమిలో విజయదశమి నీ పురస్కరించుకొని జంబిగద్దె నిర్మాణానికి పూనుకోగా భూ యాజమాన్య హక్కులు ఉన్న ఏలేటి వంశీయులు దానిని అడ్డుకున్నారు. దీనితో ఇరువర్గాల మధ్య తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేయడం తో వివాదం సద్దుమణిగింది. మండలంలోని రాజారాంపల్లి గ్రామం మొత్తంలో ఏలేటి రాజారెడ్డి వంశీయులు అత్యధిక శాతం భూమిని కలిగి ఉండడం తో గ్రామ అభివృద్ధి కోసం, చాలా చోట్ల భూమిని వితరణ చేశారు అందులో భాగంగానే గ్రామ పంచాయతీ వెనకాల ఉన్న భూమిని గ్రామ ప్రజల అవసరాల కోసం మందోట (ఒక ప్రదేశంలో కూడిన జంతు సమూహం) గా కేటాయించారు. అప్పటినుండి ఆ భూమి సాంకేతికంగా ఏలేటి వంశీయులది అయినప్పటికీ గ్రామస్తులు సమిష్టిగా గ్రామ అవసరాల కోసం వాడుకుంటున్నారు.కరీంనగర్ రాయపట్నం రాష్ట్ర రహదారి నీ ఆనుకొని , మూడు మండలాలకు మధ్యలో కేంద్రంగా ఉండడంతో వ్యాపార వాణిజ్యపరంగా దినదినాభివృద్ధి చెందడం తో రాజరాంపల్లి లో భూముల రేట్లు ఆకాశాన్నంటుతున్నాయి. తాజాగా మందోట భూమి విషయంలో జంబి గద్దె నిర్మాణాన్ని గ్రామానికి చెందిన దుర్గామాత భక్తులు విజయదశమిని పురస్కరించుకొని జమ్మి గద్దె నిర్మాణాన్ని చేపట్టడంతో విషయం తెలుసుకున్న ఏలేటి వారసులు అడ్డుకొని నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని అక్కడ ఎటువంటి నిర్మాణాన్ని చేపట్టవద్దని గ్రామస్తుల నిర్ణయం మేరకు ఏలేటి రాజారెడ్డి వంశీయులు సమిష్టి నిర్ణయం తీసుకునే వరకు అక్కడ ఎలాంటి నిర్మాణం చేపట్టవద్దని సూచించారు .తాము గ్రామ అవసరాలకు నూతనంగా మండలం ఏర్పాటు కావడంతో కార్యాలయాలకు గాని బస్టాండ్ ప్రాంగణానికి సంబంధించి ఈ భూమిని కేటాయిస్తామని తెలిపారు. మందోట భూమి విషయాన్నీ రాజకీయం చేయవద్దని తాము ఇప్పటికీ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని గ్రామస్థులు అభీష్టం మేరకు నిర్ణయం తీసుకుని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు.

# ఘనంగా దసరా పండగ వేడుకలు

### తరలివచ్చిన వేలాదిమంది భక్తులు

ధర్మపురి, ప్రభాతవార్త:





ధర్మపురి క్షేత్రం తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా పండగ వేడుకల్ని గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఉదయం వేళలో స్థానిక శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం వేళలో శ్రీ స్వామి వార్ల ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలతో జమ్మి గద్దె వరకు వెళ్లి శమీ వృక్షం కింద ఆ సీనులను చేశారు. అనంతరం షమీ ,పూజ ఆయుధపూజ నిర్వహించగా ఆయుధ పూజలో భాగంగా పోలీసులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరిపారు. పూజల అనంతరం స్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తిరిగి ఆలయానికి తీసుకురాగా వేలాదిమంది భక్తులు ఊరేగింపులో పాల్గొని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం నృసిం హస్వామి దేవాలయాన్ని భక్తులు దర్శించుకుని ఒకరికొకరు షమీ ఆకు ఇచ్చుకుంటూ దసరా పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే బస్టాండ్ సమీపాన రావణాసురుడి దహనకాండ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పండగ వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

గొల్లపల్లి, ప్రభాతవార్త:




వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష ్యమని ఆర్ఎస్ఎస్ వక్త శ్రీ వేముల సంతోష్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాల్లో భాగంగా మండలం లోని ఇస్రాజ్ పల్లి ఆర్ఎస్ఎస్ ఉప మండల శాఖ ఆధ్వర్యంలో యాదవ సంఘం వద్ద విజయదశమి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన సంతోష్ మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోనే అనేక దేశాల్లో పని చేస్తుందని అన్నారు. ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో బుదారపు శ్రీహరి జిల్లా సంపర్క్ ప్రముఖ్, అందే శ్రీనివాస్,గద్దె రవి, కందుకూరి చిరంజీవి, బైరం నారాయణ, బత్తుల శ్రీనివాస్, గంద్ర ప్రసాద్ రావు, సంగెం మల్లేశం, మతులపురం సతీష్, సిద్ధుల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారంలో ఘనంగా శ్రీ దుర్గా మాత నిమజ్జన యాత్ర వేడుకలు

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శ్రీ దుర్గా మాత నవరాత్రుల్లో భాగంగా గురువారం దుర్గామాతను పెద్ద సంఖ్యలో భక్తులు ఆనందంగా నృత్యాలు చేస్తూ అమ్మవారి భజన కీర్తనలతో గ్రామస్తులు ఊరేగింపుతో అమ్మవారిని శోభయాత్రలో పాల్గొన్నారు ,దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి జంబిపూజ బుగ్గారం మండల ప్రత్యేక అధికారి జి సునీత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అధికారి అక్బర్ శావా ఊరేగింపులో పాల్గొనీ జమ్మి చెట్టుకు పూజ నిర్వహించి అనంతరం జంబి ఆకుతో ప్రజలందరూ అలైబలై తీసుకున్నారు కార్యక్రమాలు ప్రజలు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త

# వైభవంగా దుర్గామాత నిమజ్జనోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త :



దేవి శరన్నవరోత్రోత్సవాల సందర్భంగా పది రోజులపాటు పూజలందుకున్న దుర్గామాత విగ్రహాలను గురువారం,శుక్రవారం గ్రామ పొలిమేరలోని చెరువులు,వాగులలో అమ్మవారికి అభిషేకం నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని భీమరాజు పల్లి, రాఘవపట్నం, బొంకూర్, శ్రీరాముల పల్లె,వివిధ గ్రామాలలో అమ్మవారికి నిత్య పూజల అనంతరం ఉద్వాసన పలికి విగ్రహంతో గ్రామాలలో శోభయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మహిషాసుర వధ కార్యక్రమం నిర్వహించారు. శోభాయాత్రలో డీజే చప్పుల నడుమ మహిళలు, యువతీ, యువకులు, భవానీలు అమ్మవారి పాటలకు నృత్యాలతో అలరించారు అమ్మవారి శోభయాత్ర చూడ్డానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మండలంలోని అన్ని గ్రామాలలో జమ్మి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బంగారం (జమ్మి ఆకు) తుంచి చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరికొకరు బంగారాన్ని పెట్టి ఆలయై బలై తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భీమరాజు పల్లి దుర్గ భవాని సేవా సమితి వ్యవస్థాపకులు బొమ్మన కుమార్, గొల్లపెల్లి విజయదుర్గ, నవదుర్గ సేవా సమితి సభ్యులు, వాసవి మాత ఆలయ కమిటీ, వైశ్య సంఘం మండల ,పట్టణ అధ్యక్షులు, రాఘవపట్నం దుర్గా సేవా సమితి సభ్యులు, మహిళలు, భవానిలు పాల్గొన్నారు.

# ధర్మపురిలోముగిసిన క్రికెట్ టోర్నీ

ధర్మపురి-ప్రభాతవార్త:



ధర్మపురిలో గత పది రోజులుగా మహాశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలస్థాయి లీగ్స్ క్రికెట్ టోర్నీ శుక్రవారం ముగిసింది. ఇట్టి టోర్నీలో 10 జట్లు పాల్గొనగా,మల్లేష్ జట్టు విజయం సాధించగా,మార్నింగ్ వాకర్స్ జట్టు రన్నరప్ గా నిలిచింది.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బుర్ర మనోజ్ కు లభించగా,మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కాసారపు రాజుకు లభించింది.గెలిచిన జట్టుకు నగదు బహుమతి తో పాటు కప్స్ ను మాదాసు నికిల్ స్పాన్సర్ చేయగా,రన్నర్స్ జట్టుకు నగదు బహుమతితో పాటు కప్స్ మ్యాన సనత్ స్పాన్సర్ చేశారు. ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించిన జట్టుతో పాటు రన్నర్ జట్టును స్థానికులు అభినందించారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

నేలకొండపల్లి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :

దేవీ నవరాత్రి ఉత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లిమండలం లోని వివిధ గ్రామాలలో కనకదుర్గమాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. దుర్గామాత ఉత్సవ కమిటి నిర్వాహకులు రాజపుత్ర సత్యనారాయణ సింగ్ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అశేష జనసందోహంలో విజయదశమి వేడుకలు

### విజయదశమి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల కేంద్రంతో పాటు మానాల, గిరిజనతండా గ్రామాల్లో విజయదశమి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండకేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి వారిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మండకేంద్రంలో దసరా వేడుకల సందర్భంగా ప్రహ్లాద పర్వతంపై వెలిసిన శ్రీలక్ష్మీనరసింహ స్వామివారు కోవెల పైనుండి ఊరేగింపుగా వెళ్లి ప్రభుత్వ పాఠశాలలోఏర్పాటు చేసిన జమ్మి వద్దకు చేరుకుని ఆనవాయితీగా వస్తున్న జమ్మిపూజ వేడుకలు నిర్వహించారు. అక్కడ నుండి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారు, గ్రామంలోనెలకొల్పిన దుర్గామాతను మేళతాళాల నడుమ ఊరేగించారు. ఊరేగింపులో మహిళల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాల



ఆవరణలో ఏర్పాటు చేసిన జమ్మి ఉత్సవానికి స్వామివారు చేరుకోగానే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నాయకులు, పూజారులు జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన రావణాసురుడి బొమ్మను దుర్గామాత చేతుల మీదుగా దహనం చేశారు. అనంతరం ఒకరికిఒకరు జమ్మి ఆకు ఇచ్చి ఆలింగనం చేసుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామంలో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను మేళతాళానడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లి బతుకమ్మ కుంటలో నిమజ్జనం చేశారు. దసరా పండుగ సందర్భంగా మహిళలు, యువకులు, చిన్నారులు, నూతన వస్త్రాలుధరించి దసరా సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఎలాంటి ఘటనలు జరుగకుండా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తుఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం. ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, మాజీ ఎంపీపీ గంగం స్వరుపమహేష్, ఎంపీటీసీలుమంచె లావణ్య రాజేశం, చెప్యాల రవలిక సంజీవ్, మాజీ ఎఎంసీ వైస్ చైర్మన్ కంటె రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్‌తో తమిళనాడు జెన్ కో ఎండీ చర్చలు

### 10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం

### నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్



నుంచి తమిళ నాడు పవర్ జనరేషన్ కార్పో రేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ ఎండీ ఎం.గోవిందరావు... సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడులోని తుత్తుకూడి జిల్లా ఉడంగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ శ్రీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిం దరావు పేర్కొన్నారు.ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వీరోచిత పోరాటాలతో అకాడ ప్రదర్శన

### విజయదశమి వేడుకల్లో ఆకర్షణగా నిలిచిన

### రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి కర్రసాము

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

విజయదశమి పండుగ సందర్భంగా స్థానిక హనుమాన్ నగర్, గోదావరిఖనిలో జై భారత్ హనుమాన్ అకాడ ఆధ్వర్యంలో నిర్వహించిన అకాడ ప్రదర్శన విశేషంగా జరిగింది. గత 40 సంవత్సరాలుగా వస్తాద్ మచ్చ శంకర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ అకాడ సంప్రదాయ పోరాట కళలను పరిరకిస్తూ, కొత్త తరానికి నేర్పిస్తూ వస్తోంది.ప్రదర్శనలో బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి పాల్గొని కర్రసాము చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రాచీన యుద్ధ కళలు కేవలం సంప్రదాయంగా కాకుండా, మహిళల ఆత్మరక్షణకు, సమాజంలో ధైర్యం పెంపొందించడానికి ఎంతో ఉపయోగపడతాయని, యువత ఈ కళలను నేర్చుకోవడం సమయానుకూలం అని అన్నారు.ఈ అకాడలో ప్రదర్శనతో పాటు, ఆసక్తి ఉన్నవారికి యుద్ధకళల శిక్షణ కూడా అంది స్తున్నారు. ముఖ్యంగా మహిళలపై జరు గుతున్న దాడుల దృష్ట్యా, వారి ఆత్మ రక్షణకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయు క్తమవుతుందని నిర్వాహకులు తెలి పారు.ఈ ప్రదర్శనలో అకాడ కెప్టెన్లు శ్రీనివాస్, విశ్వాస్, దామో దర్, జనగామ శ్రీనివాస్, సమ్మ య్యలతో పాటు సుమారు 70 మంది మహిళలు, చిన్నపిల్లలు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధాన చౌరస్తా వద్ద ఊరేగింపుగా నిర్వహించిన ఈ ప్రదర్శనకు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ప్రోత్సహించారు.



# విజయ దశమి అందరికీ విజయాలను ప్రసాదించాలి

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

### పెద్దపల్లిలో ఘనంగా దసరా వేడుకలు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**





విజయ దశమి అందరికీ విజయాలను ప్రసాదించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఆకాంక్షించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన షమీ పూజలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంప్రదాయము ప్రకారం జమ్మి పెట్టి ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజయదశమి సాంప్రదాయాన్ని ప్రజలకు వివరించారు. దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యంతో ఉండాలని, పెద్దపల్లి నియోజకవర్గం సుభిక్షంగా విరాజిల్లుతూ, అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తూ రాష్టానికి దేశానికే ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, పెద్దపల్లి ఎసిపి గజ్జి కృష్ణ, పోలీస్ యంత్రాంగం, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పెద్దఎత్తున నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవంగా దసరా వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో గురువారం వైభవంగా దసరా, నవరాత్రి వేడుకలు జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 9 రోజులుగా దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి రోజూ వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 9వ రోజు శ్రీ మహాలక్ష్మి రాజరాజేశ్వర దేవి అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. అమ్మవారికి శ్రీ సూక్తం శ్రీ దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్ర నామ అష్టోత్తర సహిత పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా ఉదయం ఆలయంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజ అనంతరం భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పించారు. అనంతరం 10గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ఉదయం మహాలక్ష్మి ఆలయం, జంబి గద్దె వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరుడు పార్వతి దేవి అనంత పద్మనాభ స్వామిలకు ఆలయంలో శమి పూజ గావించారు. ఆలయంలో నిత్య పూజలు, అభిషేకాలు, నిషి పూజతో నవరాత్రులు ముగిసాయి. ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. దసరా సందర్భంగా భక్తులు పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వాహనాలకు వాహన పూజ జరిపించుకున్నారు. స్వామివారి ఊరేగింపు వేడుకల్లో రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

